ఉగ్ర-భీమ రథ శాంతి

(షష్ట్యబ్దపూర్తి, సప్తత్యబ్దపూర్తి శాంతి కల్పము)

సంకలనము

ఆచార్య శ్రీ వడ్లమూడి వెంకటేశ్వరరావు

వృద్ధాప్యంలో (మలివయసులో) జరిపే శాంతులు

పురుషునికి 60 సంవత్సరాల వయసులో షష్టిపూర్తి మరియు
80 సంవత్సరాల వయసులో సహస్ర చంద్ర దర్శన శాంతి చేయడం
మనం సర్వ సాధారణంగా చూస్తుంటాము.
కాని భాస్కరభట్టు అభిప్రాయం ప్రకారం 50 సంవత్సరాల వయసు మొదలుకొని
ప్రతి 5 సంవత్సరాలకు అరిష్టం తొలగిపోవడానికి వయోవస్థా శాంతులు జరిపించాలి.
(భట్టభాస్కరీయ మతానుసారిణ్యః వయోవస్థా శాంతయః పంచాశత్
వర్షమారభ్య పంచభిః పంచభిః వర్షైర్యుక్తాః।
(అన్యమతేన - షష్టితమ వర్షమారభ్య దశభిర్దశభిర్వర్షైః శాంతిరుక్తాః))

శ్లో॥ వైష్ణవీ వారుణీ చైవ తతశ్చోగ్రరథీ తథా ।
మహారథీ భీమరథీ ఐంద్రీచైవ విశేషతః ॥1॥
చాంద్రీదార్శనికీ రౌద్రీ సౌరీ మృత్యుంజయీ తథా।
మహామృత్యుంజయీ శాంతిః క్రమశశ్చ ప్రకీర్తితాః ।
అరిష్ట పరిహారార్థం శాంతిం కుర్యాత్ప్రయత్నతః ॥2॥

వాటి వివరాలు క్రింద తెలిపినట్లుగా...

1. వైష్ణవీ శాంతి ----50 వ సంవత్సరము
2. వారుణీ శాంతి ----55 వ సంవత్సరము
3. ఉగ్రరథ శాంతి ---60 వ సంవత్సరము
4. మృత్యుంజయ శాంతి ---65 వ సంవత్సరము
5. భౌమరథీ శాంతి ---70 వ సంవత్సరము
6. ఐంద్రీ శాంతి ---75 వ సంవత్సరము
7.సహస్ర చంద్ర దర్శన శాంతి ---80 వ సంవత్సరము
8. రౌద్రీ శాంతి ---85 వ సంవత్సరము
9.కాలస్వరూప శౌరి శాంతి ---90 వ సంవత్సరము
10. త్ర్యంబక మహారథి శాంతి ---95 వ సంవత్సరము
11. శతాబ్ది -- మహామృత్యుంజయ శాంతి --- 100 వ సంవత్సరము

షష్టిపూర్తి - సంపద

స్వప్నంలో జరిగిన విషయాలు అసత్యాలని మెలకువ వచ్చిన తర్వాతనే తెలిసినట్లు, మెలకవలో జరిగినవన్నీ అసత్యాలని తెలియాలంటే జ్ఞానం కల్గినప్పుడే తెలుస్తుంది. మన శరీరంలో పంచభూతాలు యున్నవి. కానీ అవి మనల్ని ఆశ్రయించి యున్నప్పటికి అవి మనల్ని స్పృశించవు. మనలోయున్న పంచభూతాలలో పరమాత్మ యున్నాడు. కానీ వాటియందు పరమాత్మను దర్శింప లేకున్నాము. ఈ అజ్ఞానాన్ని తొలగించుకొని జ్ఞానం పొందాలంటే స్వామిని ఆశ్రయించడం పరిష్కారం. కారణం "మార్గోనేయోనయః" "మార్గం ఆయనే మార్గం చూపించేది ఆయనే. మార్గంలో నడిపించేది ఆయనే" కనుక నాలోని "అహంకారం"ను తొలగింపచేసి స్వామిని దక్కించుకునేందుకు అవసరమయిన జన్మనిచ్చిన తల్లిదండ్రులకు నమస్కరిస్తూ స్వప్నంలా జరిగిపోయిన యాభై తొమ్మిది సంవత్సరాలు నెమరువేసుకుంటూ భవిష్యత్తులో ధర్మాచరణ బద్ధుడనై యుండగలందులకు పెద్దలందరి ఆశీర్వచనములను ఆశిస్తూ ఈ చిరు పొత్తమును మీముందుంచుతున్నాను.

కలియుగమందు ఏమానవుడు నూరు సంవత్సరములు జీవితుడగుచున్నాడో, యాతడు మిక్కిలి పుణ్యాత్ముడని శాస్త్రములచే వివరింపబడి యున్నది. స్కాంద పురాణగ్రస్తమైన విషయాన్ని విచారణచేస్తే "గత జన్మలయందు చేయబడిన పుణ్య కర్మముచేత పూర్ణాయువు పొందిన మానవుడు పుణ్యాత్ముడని తెలియ చేయబడినది. "శరీరం ఖలు ధర్మ సాధనం" అన్నారు. శరీరం యున్నయెడల అన్ని ధర్మములు ఆచరింపవచ్చును. ధర్మములను సక్రమముగా ఆచరించుచు, ఇతరులకు ఆదర్శముగా యుండగలందులకు మాత్రమే నూరు సంవత్సరముల జీవన కాలము నిర్దేశింపబడి యున్నది. నూరు సంవత్సరములు జీవించి యుండుటకు కేవలం ఈ జన్మయందు చేయబడిన పుణ్యకర్మములు మాత్రమే సహకరించవు. గతజన్మలలో చేయబడిన పుణ్యకర్మముల ఫలములు యాతని నూరు సంవత్సరముల జీవనమునకు సహకరించును. నా ఈ షష్టిపూర్తి కార్యక్రమ సంకల్పము కాగానే నా సతీమణి నన్నొక ప్రశ్న వేసినది. నూరు సంవత్సరములు జీవించియున్న వారందరు ఈ

షష్టిపూర్తి చేసుకున్న వారేనాయని అడిగింది. సహజంగా స్త్రీలు ఆశావాదంవైపు మాత్రమే యోచనచేసి ప్రశ్నలు వేస్తారు. ఆ ప్రశ్న వెనుకయున్న "వివేచిత స్పందనావాదము" (డైరెక్టికల్ మెటీరియలిజం) నేను గ్రహించాను. షష్టిపూర్తి చేసుకున్న వారందరు నూరు సంవత్సరాలు జీవిస్తారా? కానట్లయితే ఇంత తతంగం ఎందుకు. మానవులందరు కలియుగంలో ఆశతోనే అనేకవ్రతాలు చేస్తారు. ఆశతోనే పోటీ పరీక్షలు వ్రాస్తారు. ఆశతోనే జీవన పోరాటం సాగిస్తారు. కానీ వారి ఆశయ సాధనా మార్గంలో వారుపడే శ్రమకి తాత్కాలికంగా మంచి ఫలితాన్ని పొందలేకపోయినా తర్వాతి కాలంలో జరిగే పరీక్షలకి ఆ శ్రమ పునాదిగా నిలుస్తోందనే విషయం ఎవ్వరు కాదనలేని సత్యమే కదా! అలాగే వ్యక్తి తన నూరుసంవత్సరాల మనగడకు గతజన్మలలో తానుచేసిన పుణ్యకర్మల ఫలం పునాదియనే విషయం నిశ్చయం నిస్సంశయము. కనుక ఈ జన్మలో నూరు సంవత్సరాలు జీవించియున్న వ్యక్తి షష్టిపూర్తి చేసుకొనకపోయినా అతని జన్మాంతరాలలో జరిగిన పుణ్యకర్మల ఫలం పొందుతున్నాడని చెప్పక తప్పదు. జన్మ జన్మ సుకృతాలవల్ల ఫలానావారు ఇంత కీర్తిమంతులయ్యారని పొగడటం వింటుంటాము. కనుక షష్టిపూర్తి సంపద సాధనలో జరిపించే విశేష ఆవాహనాలు, దానాలు, జపాలు వల్ల ఆ మానవుని జీవనకాలం పొడిగింపబడుతుందనే విషయం నిర్వివాదాంశము.

కాగా అసలు ఈ నూరు సంవత్సరములు జీవించాలనే తాపత్రయం ఏమిటి? ఏ డెబ్బై, ఎనభై సంవత్సరాములో చాలదా : నూరు సంవత్సరాల నెందకు ఆశ్రయించారు. నూరు తత్వజ్ఞానము "కలియున్నదని ఆధ్యాత్మిక వాదుల నమ్మిక నూరులో (100) రెండు సున్నలు ఒకటి యనే అంకె తర్వాత చేరి నూరు అయినది. ఇక్కడ ఒకటి యనే సంఖ్య భాగవతత్త్వము. ఒకటి తర్వాత సున్న జీవతత్వము తర్వాత సున్న ప్రకృతితత్వం. ఈ జీవతత్వాన్ని ఆశ్రయించి యున్న జీవి అనిత్యుడు. కానీ వానియందు గల దేహినిత్యుడు. అతడే పరబ్రహ్మస్వరూపం అనగా పరమాత్మ. జీవియందుగల పరమాత్మ (నీవారశూకవత్తన్వీ, పీతా భాస్వ త్యణూపమా తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః – మంత్రపుష్పం) తాను జీవియందు ప్రవేశించి ఆ జీవికి ప్రకృతితత్వంచేత సహాయమందింపచేసి భాగవతత్త్వం ప్రసాదింప చేసాడు. ఇంతలోతైన ఆధ్యాత్మిక భావన కల్గియున్నందున నూరుకి ప్రాధాన్యత

కనుకనే మనపూర్వులు "శతమానం భవతి" అని ఆశీస్సులందించటం ఆచారంగా వస్తున్నది. ఈ విషయంమీద ఇంత ప్రస్తావన ఎందుకు చేయవలసి వచ్చిందంటే మహాభారతం అనుశాసన పర్వం (149) ప్రకారం మనం ఏదైనా కార్యక్రమం సంకల్పం చేయాలంటే దాని విషయమై అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలుసుకొని చేయమని శాస్త్రాదేశం. "జ్ఞాత్వా కుర్వీత కర్మాణి" అని మహాభారతం శాసిస్తున్నది.

అసలు షష్టిపూర్తి మానవుడు ఎప్పుడు చేసుకోవాలి. పూర్తి అనగానే అరవై నిండగానే అని మనందరికి అనిపిస్తుంది. కనుక 60 నిండి 61వ పడిలో చేసుకోవాలా? లేక అరవైలోనే చేసుకోవాలా. లౌకికంగా మనం ఆలోచన చేద్దాము. అరవై సంవత్సరాలకి పదవీ విరమణ అంటే పదవీ విరమణోత్సవము ఎప్పుడు జరుపుకుంటున్నాము. అసలు అరవై సంవత్సరాలకి పదవి విరమణ అంటే అరవయ్యో పడిలో కూడ పనిచేసి అరవై ఒకటిలో విరమణ చేయ కల్గుతున్నామా? కాదు కదా 59వ పడి పూర్తి కాగానే అరవయ్యోపడి మొదటి రోజు కూడ పనిచేసే కార్యాలయంలోనికి రానివ్వరు. మనం నిత్యం చూస్తూ అనుభవిస్తున్న విషయమే. కనుక దానిలో వాదనకు తావులేదు. వివరణ అవసరంలేదు. కాని షష్టిపూర్తి యనగానే అరవై నిండిన తర్వాతనా అరవై ప్రారంభంలో చేసుకోవాలా అని ఆలోచన చేస్తాము. పైన నేను పేర్కొన్న లౌకిక వివరణ చదువరులకు సంశయం తీరి యుండవచ్చును. ఈ విషయమై స్కాంద పురాణంలోకి వెడితే వ్యాసమహర్షులవారు వైశంపాయనులు షష్టిపూర్తి సంపదపైవేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ

"షష్టి వర్షేతు సంప్రాప్తే ద్విజశ్రద్ధాసమన్వితః" అని చెప్తారు. అనగా అరవై సంవత్సరాలు రాగానే శ్రద్ధాభక్తులతో వేద వేదాంతములు తెలిసిన విప్రులనాశ్రయించి ఈ కార్యక్రమములను జరిపించుకొనవలెనని తెలియనగును. అంతేకాక మహర్షి బోధాయన వారు కూడ తమ పండిత పరిష్కారమందు అరువది సంవత్సరములు మానవునకు ప్రవేశించగానే ఆతని జన్మతిథియందు హోమ కార్యక్రమములు జరుపవలెనని తెల్పిరి. ఇంకను వారి పరిష్కారమందు ఆతని జన్మతిథి యందు కుదరని యెడల అనగా ఆదిదైవిక, ఆది భౌతికాది విఘ్నములు కల్గినపుడు మాత్రమ యాతడు ఆ అరవై సంవత్సర కాలములో మంచిరోజున జరిపించు [illegible]

పురస్కరించుకొని "జ్ఞాత్వాకుర్వీత కర్మాణి" ననుసరించి నేను పరిశీలించిన మేరకు ఈ షష్ఠిపూర్తి విషయాలను మీముందుంచుతున్నాను.

నా ఈ సాధనకు నాకు జన్మనిచ్చిన తల్లితండ్రులు కీ॥శే॥ కీసర వేంకట రామనరసింహరావుగారు, మా అమ్మగారు కీ॥శే॥ సరస్వతీ ప్రసునాంబగారలకు మనసా వాచా కర్మణా నమస్సుమాంజలులు సమర్పిస్తూ వారికి నేను జన్మ న్మలకి ఋణగ్రస్తుడనే విషయాన్ని అనునిత్యం గుర్తుచేసుకుంటానని సవినయంగా తెలియచేస్తున్నాను. చదువరులను ఈ షష్ఠిపూర్తి సంపదను పూర్తిగా చదివి ఆకళింపు చేసుకొనగలరని ఆశిస్తున్నాను.

'ప్రభవ' నామ సంవత్సరము మొదలిడి 'క్షయ' నామ సంవత్సరము వరకు 60 సంవత్సరాలు. ఒక విధముగా ఈ కాలానికి సంకేతం అరువది. కనుకనే సెకనులు, నిమిషాలు, ఘడియలు, విఘడియలు అన్నియు ఈ అరువది అనే సంకేతం మీదనే నడుస్తుండటం గమనిస్తాము. ఒక రోజుకి ఘడియలు అరువది. అలాగే విఘడియలు అరువది. నవగ్రహాలు వాటి దిశలు ఒక ఆవృత్తికి 120 సంవత్సరాలు. దీనిని బట్టి ఆవృత్తి ప్రకారం మనిషి ఏ సంవత్సరంలో పుట్టాడో అతనికి మరల అదే పేరున్న సంవత్సరానికి షష్ఠిపూర్తి జరగాలి. ఇది గ్రహవీక్షణ మార్గంలో మార్పు అనబడుతుంది. అనగా తిరిగి మరియొక ఆవృత్తి. దీనినే మరియొక జన్మ అనవచ్చు. కనుక ఈ జనన దోషం తొలగడానికి షష్ఠిపూర్తి కార్యక్రమము అవసరము యని పండిత పరిష్కారము. త్రిమూర్తులకు చతుస్సముద్రాలకు పంచభూతాలకు సప్తలోకాలకు అష్టవసువులకు నవబ్రహ్మలకు దశదిశలకు ఏకాదశ రుద్రులకు ద్వాదశ ఆదిత్యులకు బ్రహ్మకు రెండు అయనాలకు ఆరు ఋతువులకు పన్నెండుమాసాలకి రెండు పక్షాలకి అరువది సంవత్సరాలకి వెరశి 360 రోజులను నడిపించే దేవతలకు కలశరూపంలో పూజలు శాస్త్రోక్తంగా జరపటం షష్ఠిపూర్తి సంపద అనబడుతుంది.

ఈ కలశ ఆహ్వానాలు క్రిందటిరోజు సాయంత్రమే మండపాన్ని సిద్ధము చేసి జరుపబడతాయి. వారందరికి ప్రార్థనలు శక్తికొలది నివేదనలు జరుగుతాయి. తెల్లవారితే షష్ఠిపూర్తి చేసుకునే మానవుని యింటియందు సకల దేవతాగణాలు ఆహ్వానింపబడి నివశించడం నిజంగా ఆ మానవుని యదృష్టంగానే భావింపబడాలి.

తెలతెలవారుతుండగనే హోమాలు శరీరగతంగా సప్తధాతువులు యున్న కారణంగా సమిధలలో తిప్ప, పాలక, చంద్ర, అత్తి, జిల్లేడు, మోదుగ, జమ్మి మొదలైన వాటితో హోమం జరపాలి. వీటితోపాటు గంధర్వులకు ప్రీతికరమైన కుశ, అశ్వత్థ ప్లాక్ష, ఔదంబర యనే సమిధలు విధిగా హోమాలలో వాడతారు.

ఈ హోమ కార్యక్రమంగ జరిగేటప్పుడు మహామృత్యుంజయ మంత్రాలు నవగ్రహ మంత్రాలు, వేదపఠనం మొదలగునవి పఠిస్తూ హోమం జరుపబడుతుంది. ఇవన్నీయు షష్ఠిపూర్తి చేసుకొను దంపతులకు అపమృత్యువును తొలగించి శాశ్వత యశస్సు కల్గించి పరిపూర్ణ ఆయువును కల్పిస్తాయి. మానవునికి ఇంతకన్నా కావలసినదేముంది. దీనులకు, బదిరులకు, అంధులకు సానుభూతిని చూపించదగిన వారికి మృష్టాన్న భోజనాలను జరపాలి.

ఇక ముఖ్యంగా గమనించాల్సింది దానపాత్రత. 'ఈ పండితునికి ఈయవలననే మంచి సంకల్పంతో గౌరవంతో వినమ్రతతో వారి విద్యను గౌరవించి ఇచ్చే వితరణ దానపాత్రత సంతరించుకుంటుంది. పాత్రత ఎరిగి ఇచ్చిన దానం వారి కృపాకటాక్షాలు పొందటానికి అర్హమవుతుంది. ఈ విధంగా సరస్వతి మాతను గౌరవించిన కారణంగా వేద పండితుల ద్వారా వేదాశ్శీసులు పొందినందువల్ల దంపతులకి ఆముష్మిక సౌఖ్యాలు కల్పింపబడతాయి.

ఈ సందర్భంగా షష్ఠిపూర్తి సంపదను పొందిన దంపతులకు పరమేశ్వర కటాక్షం తథ్యం.

శతమానం భవతి శతాయుః పురుష
శృతేంద్రియ ఆయుష్యే వేంద్రియ ప్రతితిష్ఠతి.

ఈ షష్ఠిపూర్తి సంపదలో స్త్రీకి గల పాత్ర అనిర్వచనీయం. గృహస్థాశ్రమంలో స్త్రీకి భారతీయ సంస్కృతి కల్పించిన స్థానాన్ని కొన్ని మంత్రార్థాలతో విశ్లేషించుకొని షష్ఠిపూర్తి వివరాలలోకి వెళదాము.

మాతృదేవోభవ

పితృదేవోభవ

ఆచార్యదేవోభవ

ఈ మహావాక్యాలు అందరికి సుపరిచితాలే. కానీ ఈ మహావాక్యాలు గురువు స్నాతకుడకు ఉపదేశించవలసినదిగా తైత్తిరీయోపనిషత్తు తెలియపరచుచున్నది. దైవాన్ని ప్రతినిత్యము పూజిస్తూ అనుష్టానాలు జరిపే హైందవులకు దైవము పరమ పూజనీయము. అట్టి నీవు పూజించు దైవమే తల్లియని, తండ్రియని, మరియు గురువు యని తెలుసుకొనుమని తెలియచేయు భారతీయ సాంప్రదాయ భావనలే భారతీయుల సంస్కారాలకి పునాదులు.

ఆహా ఏమి ప్రాచీన ఋషుల మేధాసంపత్తులు. వారి ఆదేశాలు వారి ఉపదేశాలు భారతీయ లెల్లరకు శిరోధార్యములు. జన్మనిచ్చిన తల్లితండ్రులు జ్ఞాన ప్రదాతయైన గురువులు ప్రత్యక్ష దైవములని వివాహమున కుద్యుక్తుడైన స్నాతకునకు గురువు శాసనములుగా తెలియపర్చెదరు.

ఏష ఆదేశః = ఇది మా ఆదేశము; ఏష ఉపదేశః = ఇది మా ఉపదేశము; అంతేకాదు ఏషా వేదోపనిషత్ అని అంటారు. అనగా ఇది ఉపనిషత్తుగా ఎరుగవలసినది అంటూ ఇంకా కొద్దిగా ప్రేమతో వాత్సల్య పూర్వకముగా 'ఏద దనుశాసనం' మేము నిన్ను శాసించునదిదియే అని ప్రేమపూర్వక మంగళా శాసనాలు తెలియపరుస్తారు. సృష్టి యావత్తులో కెల్ల తల్లిని దైవముగా భావింపుము అని తెలియపరచే ఏకైక ప్రాచీన ఋషి భావనా పరంపర, భారతీయ సాంప్రదాయక విలువలు మనకి తెలియపరుస్తున్నవి. వివాహానికి ముందు జరుపు స్నాతక ఘట్టము ఈ మహా వాక్యాల్ని వెల్లడి చేస్తున్నది.

ఈ రోజు మన కార్యక్రమ విషయం "షష్ఠిపూర్తి" సంపద. దీనిని విశ్లేషణకు కొంత విషయ వివరణ చేసినట్లైతే "షష్ఠిపూర్తి సంపద" ని అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది. మా తల్లిగారు శ్రీమతి సరస్వతి ప్రసూనాంబ గారిని మా చెల్లెలు శ్రీమతి ఝాన్సి రెండు మూడు కీర్తనలు నేర్పమని అడిగితే ముందు జంటస్వరాలు, సరళీస్వరాలు నేర్చుకో, తర్వాత కీర్తనలు అన్నారు. అలాకాదు రెండుకీర్తనలు నేర్పు అన్నది. దానికి అమ్మ ఇంగ్లీషు మాస్టరు నామవాచకాలు, క్రియలు నేర్పకుండా గ్రామరు నేర్పగలడా అని అడిగిందట. అలాగే పూర్తి అవగాహన 'షష్ఠిపూర్తి' విషయమై చదువరులకు ఏర్పడాలనే సద్భావనతో కొన్ని ముఖ్య విషయాలను మీ ముందుంచుతాను.

'షష్ఠిపూర్తి' యొక్క ముఖ్య ఉద్దేశ్యం నూరు సంవత్సరాల ఆయుర్దాయం ఆనందమయ జీవితం కోసమని మృత్యుంజయ హోమాలు మరికొన్ని తంతులు

నిర్వహిస్తాం. దీని ముఖ్య ఉద్దేశ్యం మాత్రం నిండు జీవితకాలం పొందాలన్న అభిమతం. దీనికి స్త్రీ సహకారం అవసరం. ప్రాచీన ఋషులు ఈ ఆశయాలకి పునాదులు ప్రారంభంలోనే మానవాళికి అందచేశారు.

జీవేన శరదశ్శతమ్
నందామ శరదశ్శతమ్
మోదామ శరదశ్శతమ్
అజితామ శరదశ్శతమ్ అని ఉద్ఘాటిస్తారు. అనగా
వందసంవత్సరాలు బ్రతుకు , ఆ వందేళ్ళు హాయిగా బ్రతుకు
అంతేకాదు ఇతరులను ఆనందింపచేస్తూ ఆ వందేళ్ళు జీవించు.
అదే విధంగా అపజయాలు లేకుండా వందేళ్ళు బ్రతుకు అని అభిలషించారు.

కేవలం ఊహలలో మానవాళిని ఊరేగించకుండా ఈ సంస్కార భావనలకి అనేక పునాదులు వేశారు. అవి ఏమిటో చూద్దాం.

నేటి జీవితంలో మనం నిత్యం గమనిస్తాం. స్త్రీలను గౌరవించండి. మహిళ హక్కులు కాపాడాలి. ఇంకా చట్టసభలలో 33శాతం హక్కులకై పోరాడాలని వింటున్నాం. కానీ భారతీయ సాంప్రదాయాలలో స్త్రీకి నూటికి నూరుశాతం గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించారు.

స్త్రీని ప్రథమంగా దైవంగా చూడమన్నారు. మాతృదేవోభవ, భవ శబ్దానికి అర్థం తెలుసుకొనుము అని, తల్లిని దైవముగా తెలుసుకొనుము. మరి ఏ ఇతర మతములలో లేని ఈ సంస్కార భావన, నిత్యనూతనము స్ఫూర్తిదాయకము కాదని అనగలమా? ఇటువంటి పవిత్ర భావనలు సమాజం మీద సత్ఫలితాలనిచ్చి మానసిక రుగ్మతలను తగ్గించి జీవితకాలాన్ని పెంచుతాయి.

వివాహమునకు ముందు కన్యాదాత వద్దకు వచ్చి వరుని తండ్రి ఇలా అడుగుతాడు. పవిత్రము, అత్యంత గౌరవప్రదమైన మీ కుటుంబమునందు గల మీ కుమార్తెకు 'ధర్మ ప్రజా సంపత్యర్థం వృణీమహే' అనగా ధర్మపరమైన సంతానము కొరకు కన్యను వధువుగా అడుగుచున్నాము అని అంటాడు. అప్పుడు వధువు తండ్రి 'వృణీదం' అలాగే కానీయుడు అంటూ 'దాస్యామి' ఇచ్చుచున్నాను అని వధువు వరునికి ఇచ్చినట్లు ప్రకటించగానే శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ధర్మ ప్రజా సంపత్యర్థం స్త్రియం ఉద్వహే' అని వరునిచే చెప్పిస్తారు. అనగా శ్రీ పరమేశ్వరుని

ప్రీతి కొరకు ధర్మబద్ధమైన సంతతి కొరకు ఈ వధువును వివాహము చేసికొనుచున్నాను. అని సంకల్పంలో చెప్పిస్తారు.

తర్వాత కన్యాదాత 'సాలంకృత కన్యాదానం కరిష్యే' అని చెపుతాడు. అనగా అలంకరించుకొని వచ్చిన నా కూతురిని దానము చేయుదును అని చెపుతాడు.

ఇక మనం గమనించవలసింది ఇక్కడ జరిగే తంతుని. సాధారణంగా మనం నిత్యం చేసే దానాలని 'తుభ్యమహం సంప్రద దే నమమ' అని మంత్రం చెప్పి ఇస్తాము. 'నమమ' అనగా ఇక ఇది నాదికాదు అని అర్థం. ఈ కన్యాదానం చేసేటప్పుడు మాత్రం ఈ నమమ శబ్దాన్ని వాడరు. అనగా కన్యాదానం చేసిన ఆ కన్య స్త్రీ మూర్తిగా ఇంటి ఆడపడచుగా గంపలో కూర్చొబెట్టి పంపిన ధాన్యలక్ష్మిగా భావన చేస్తారు. ఆ వధువుకి తాను దానమివ్వబడినా పుట్టింటి మీద సర్వాధికారాలున్నాయనే అభిప్రాయాన్ని తెలియచేస్తుంది. ఇక వధువుని స్వీకరిస్తూ...

'ధర్మార్థ కామేషు త్వయి షా। నాతి చరితవ్యా' నాతి చరామి అని కన్యాదాతతో మరియు వరునితో చెప్పిస్తారు. అనగా ధర్మపరమైన విషయములందు అర్థపరమైన విషయములందు, కామపరమైన అనగా కోర్కెల విషయములందు ఈ కన్యను అతిక్రమించి ప్రవర్తించకు' అని కన్యాదాత పలికితే "నాతి చరామి" అని వరుడు 'అతిక్రమించను' అని ప్రమాణాలు చేస్తాడు. ఇవి పెళ్ళినాటి ప్రమాణాలు. ఈ తంతులలో స్త్రీకి ఇచ్చిన ప్రాముఖ్యతను మనం గమనించగలం. అటు పిమ్మట 'సప్తపది' తంతు చివర వరుడు చెప్పు మంత్రర్థములతో ఈ విశ్లేషణను విడిచి సాగుదాము. 'పుం సే పుత్రాయ వేత్త వే॥శ్రియై' - ఉత్తరయ వేత్తువ ఏహి సూనృతే' అహో ఏమి మనస్సు, శరీరము జలదరించు సన్నివేశము. ఇది వధూవరుల సమన్వయ సంభాషణలు. నీవు తప్పులు చేయకుము. నేను తప్పు చేయకుండా యుండును. నీవు ఆకాశము, నేను భామిని. నీవు శుక్రదాతవు, నేను శుక్రము దరించుదానను. నీవు మనస్సువు, ఋక్కువు, నేను వాక్కును - సామమును అగుదునని పల్కిన వధువుని దగ్గరకు తీసుకొని

'మంచి నీతి నియమములు గల ఓ కన్యకామణీ, నీవు నాతో కూడి పురుషత్వము గల సంతానము. పొందుము. సూనృత కలిగిన పుత్ర సంతతిని కనుము' అని సప్తపదిని ముగిస్తాడు.

వివాహ తంతులో అతి ప్రాముఖ్యతను సంతరించుకొన్న పాత్ర 'కన్యక' వధువు. అనగా స్త్రీకి అత్యంత ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను సంతరింపచేసిన ప్రాచీన

ఋషుల సంస్కార భావనలకు తలను వంచి నమస్కరించకుండా యుండలేము కదా. కనుక స్త్రీ మూర్తి ప్రాముఖ్యతను గృహస్థాశ్రమంలో ఆమె నిర్వహించు అతి ముఖ్యమైన పాత్రను గమనించి ఆమెను ప్రాచీనులు 'తల్లి దైవ సమానురాలు' మాతృదేవో భవ అని తల్లికి లేదా స్త్రీకి పెద్దపీట వేశారు.

అతి నిర్మలము, అత్యంత ప్రాముఖ్యమును స్త్రీ, పురుషుల సమన్వయమును తెలియపరచు ఘట్టము వివాహ తంతులలో 'యోక్త్రధారణ'. ఈ తంతు చూపరులకు అత్యంత వినోదము కల్గించును. వరుడు స్త్రీకి దగ్గరగా కూర్చుని నడుముకు ఒక త్రాటిని చుట్టి గట్టిగా ముడి వేయును. ఈ తంతును మనము వేడుకగా అవలోకించినా అపుడు వరునిచే ఉచ్చరింపబడు మంత్రార్థములు గృహస్థాశ్రమములో భవిష్యత్తులో జరుపుకొను వ్రతాది శుభకార్యక్రమములకు పునాదులుగా గ్రహింపవలెను.

ఆశాసానా సౌమనసం ప్రజాం సౌభాగ్యం తనుం
అగ్నేరనూరతా భూత్వా సన్నహ్యే సుకృతాయ కం ॥

ఓ లలనా! పవిత్రమైన మనస్సును ఉత్తమ సంతతిని, సంపదలకు నిర్మలమైన మనస్సుతో శరీరమును ధరించి అగ్ని హోత్రాది కార్యక్రమములలో నా సహచారిణివై సత్కార్య క్రమములకు ఎల్లప్పుడు సంసిద్ధురాలవై వశింపుము' అంటు నీవు ఎల్లప్పుడు నా దానివి, నీవు నన్ను విడిచి యుండకుము నీవు ఎల్లవేళలా సంస్కార నియమ కార్యక్రమములందు నాకు సహచారిణివి అని అనునయిస్తాడు. వేడుకగా గోచరించే ఈ పత్నీవ్రతోపనయనము అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకొన్న ఘట్టము.

ఈ ఘట్టమున త్రాడుతో బంధింపబడిన వధువు అనేక కార్యక్రమములందు అతనికి సహకార మందించుచు సంతాన, ఉపనయన, వివాహములందు అనేక వ్రతములందు యగ్న యాగాది క్రతువులందు సహచారిణియై వసించి నేడు వరుని షష్ఠిపూర్తి యందు కూడ ఆతడు జరుపు మృత్యుంజయాది జప యాగములందు తాను పూర్తిగా సహకారమందించుచున్న స్త్రీ మూర్తి షష్ఠిపూర్తి కార్యక్రమములో ప్రధానపాత్ర వహించు ననుటలో సందేహము లేదు. కనుకనే పురుషునిలో సగభాగమైన స్త్రీకి వేరే షష్ఠిపూర్తి కార్యక్రమములేదు.

ఇక 'షష్టిపూర్తి' మంత్రార్థ విశేషములు చెప్పుకొనుటకు ముందు అసలు ఈ షష్టిపూర్తి వ్రతము ఏ విదముగా ఏర్పడినది. ఎందుకు చేయవలసి వచ్చినది యను మీ మాంసకు సాగుతు దీనికి గల అంతరార్ధము నందు ఏర్పడిన ఘట్టమును లేదా చిన్న కథను చెప్పుకుందుము.

'దీర్ఘాయుర్భవతి శ్రీమాన్ సర్వసంపత్సమన్వితః
పుత్ర పౌత్రే పరివృత సర్వదుఃఖ వివర్జితః '

మానవుడు సర్వసంపదలతో తులతూగుతూ శ్రీమంతుడై పుత్రులను, మనుమలతో గూడియుండిననూ దీర్ఘాయువు లోపించిన యతడు అన్ని ధర్మకార్యములు నెరవేర్చలేడు గదా.

ఆయుర్వృద్ధి కారణం సర్వజంతోర్దేహస్య సువ్రత
శరీరే సతి సర్వాణి ధర్మాణి కురుతే పుమాన్ ।

అనగా సర్వ జంతువుల యొక్క శరీరగతి దీర్ఘాయువు నిర్ణయించును. ఆ శరీరమున్న యెడల ధర్మముల లాచరించ వచ్చును. ఆచరించిన ధర్మకార్యముల వలన నిర్భయత్వము, ఆరోగ్యము, దేహధారుఢ్యములను మరియు సౌఖ్యవంతము, సుఖదము అయిన జీవితమును పొందగలడు. అట్టి అద్భుతమైన దీర్ఘాయువు ఆయుర్వృద్ధి కలిగించు వ్రతమును శ్రీమహావిష్ణు స్వరూపుడైన శ్రీ వ్యాసమహాముని లోకముల కందించినాడు. ఈ వ్రతము పేరు 'షష్ఠిపూర్తి' వ్రతము. ఈ షష్ఠిపూర్తి వ్రతము త్రేతాయుగమున నహుషుని కుమారుడైన యయాతి యను రాజుచే చేయబడినది. ఈ వ్రతము చేయుటకు గల కారణ భూతురాలు రాక్షస గురువైన శుక్రుని కూతురు దేవయాని. రుషవీర్యుడను రాక్షస ప్రభువుకు శర్మిష్ఠయను కూతురు కలదు. జల క్రీడల నిమిత్తము వలువలు ఒడ్డున విడిచి యొక సరస్సులో శర్మిష్ఠ తన చెలికత్తెలతో స్నానమాచరించెను. ఈ చెలికత్తెలతో రాక్షస గురువైన శుక్రుని కూతురు దేవయాని కూడ సరస్సున దిగి జలకము లాడెను. తర్వాత అందరు ఒడ్డున చేరి తమ తమ వలువలను దరించిరి. కాని ప్రమాద వశమున దేవయాని వలువలును శర్మిష్ఠ , శర్మిష్ట వలువలు దేవయాని ధరించినారు. యంత చెలికత్తెలు వేడుకగా వారిరువురును యాటపట్టించి వలువలను ధరించినట్లుగా ఒకే వరుని ఇద్దరు పొందుచేయరు గదాయని హాస్యమాడిరి. అంత శర్మిష్ట ఉక్రోషమున దేవయానిని అనేక విధముల తూలనాడి అచట సమీపమున యున్న భయంకర కూపమునందు నెట్టివేసి చెలికత్తెలతో నిష్క్రమించెను. అంత వేట నిమిత్తమై ఏతెంచిన యయాతి మహారాజు భయంకరమగు నూతినుండి 'రక్షింపుడు, రక్షింపుడు' అను దేవయాని కేకలు విని యా నూతిన పడ్డ దేవయానిని రక్షించెను. తర్వాత రాక్షస గురువైన శుక్రుని కోరిక మేరకు యయాతి దేవయానిని వివాహమాడెను. నహుషుని కుమారుడగు యయాతిని గమనించి శర్మిష్ఠ కూడ యయాతిని వివాహమాడదలచి

తన కోరికను తండ్రియైన రుషవర్యునికి తెలియపరచెను. అప్పటికే దేవయానిని వివాహమాడిన యయాతి అందులకు అంగీకరించక విషయమును తన మామయైన శుక్రునికి తెలియపరచెను. అంత శుక్రుడు తన శిష్యుడైన రుషవీర్యుని కుమార్తె శర్మిష్ఠను వివాహమాడుటకు అనుమతించెను. శాస్త్రోక్తముగ యయాతి శర్మిష్ఠను కూడ వివాహమాడెను. దేవయాని ఎటువంటి అరమరికలు లేకుండా పతిసేవ చేయుచు కాలము వెళ్ళదీయుచుండెను. కాని దేవయానిపై గల అసూయతో శర్మిష్ఠ తన హొయలు ప్రదర్శించి యయాతిని దేవయాని కడకు వెళ్ళకుండగ ప్రయత్నములు చేయసాగెను. యయాతి కూడ శర్మిష్ఠచర్యలు పట్ల ఆకర్షితుడై ఆమెయందు అధికాసక్తి పెంచుకొనసాగెను. ఇట్లు కొంతకాలము గడచెను. తన కుమార్తె దేవయానిలో కొంత నిర్లిప్తత గమనించి శుక్రుడు కారణముకై నిలదీసెను. అంత దేవయాని శర్మిష్ఠ చర్యలను యయాతి ఆమెయందు చూపు ఆసక్తిని చెప్పి విచార గ్రస్తురాలాయెను. అంత శుక్రుడు కోపించి యయాతిని దుష్టబుద్ధి తో చరించినావు కాన ఆ కామకలాపములకుపయోగించలేని దర్మకార్యములకు వీలులేని ముసలితనముతో మన్మథ వికారము లేనివాడవుగా యుండి కాంతా విముఖుండవై చరింపమని శపించెను. ఇట్లు కొంతకాలము గడిచెను. దేవయాని, శర్మిష్ఠ లిరువురు యయాతి శాపగ్రస్తుడగుట వల్ల అమితముగా బాధపడసాగిరి. ఇద్దరు శుక్రుని వద్దకేగి తాము చేసిన తప్పులకు యయాతి కష్టపడుట సమ్మతము కాదని యయాతిని కరుణించి తమ భర్తను కాపాడమని వేడుకొనిరి. అంత యయాతి కూడ తన శాపవిమెచన సాధనమును తెలియచేయమని ప్రార్థించెను.

అంత శుక్రుడు ఓ రాజా ఈ ముసలితనము పోయి దీర్ఘాయువు కలిగి సౌఖ్యమైన జీవితము గడుపుటకు శ్రీవ్యాసభగవానునిచే చెప్పబడిన షష్టిపూర్తి యను గొప్ప వ్రతము కలదు అని చెప్పెను. అంత యయాతి ఓ మహానుభావా! కేవలము ఈ వ్రతము నా స్వార్థ బుద్ధికొరకు కాక కల్యాణప్రదమైన మానవ లోకము కొరకు నిరంతర దైవకార్యక్రమముల కొరకు తద్వార లోక శాంతి కొరకు ఈ వ్రత విధానమును నా యందలి కృపచే తెలియచేయవలసినదిగా ప్రార్థించెను.

అంత జామాతుర్వచనం శృత్వా శుక్రః ప్రోవాచ సాదరం

అల్లుని శరణాగతి విని శుక్రుడు ఇలా చెప్పసాగెను.

ప్రాయశ్చిత్తం ప్రథమతః కృత్వా పుణ్యాహ పూర్వకం.

ఈ వ్రతము చేయువాడు మొదట పుణ్యాహపూర్వకముగ ప్రాయశ్చిత్తము చేసుకొనవలెను. షష్ఠి వర్షేతు సంప్రాప్తే కర్తవ్యం మనుజైర్నృప.

అరువది సంవత్సరములు రాగానే అరువది సంవత్సరమందు ఈ వ్రతము చేసుకొనవచ్చును.

మంటపం కారయిత్వాథ కలశాన్ షష్ఠి సంఖ్యయా ।

అరువదది కలశములను అరువది ప్రతిమలచే మంటపారాధనము చేసి హోమం కృత్వా యధ్యాన్యాయం పూర్ణాహుతి మతః పరం ।

చేయవలసిన హోమములు యధావిధిగా చేసి పూర్ణాహుతి చేయవలెను.

బ్రాహ్మణానోజయే తశ్చాత్ యథా విత్తానుసారతః ।

తర్వాత యధాశక్తి బ్రాహ్మణ సమారాధన చేయవలెను.

ఏవం కురు మహరాజన్ వాంచితం లభసేదృవం ॥

ఇట్లు చేసిన యెడల నీ వృద్ధాప్య సమస్యతీరి నీ కోరికలన్నియు నెరవేరగలవని శుక్రుడు శ్రీ వ్యాసమహర్షి చే చెప్పబడిన స్కాంద పురాణములోని షష్ఠిపూర్తి వ్రత మహిమను మానవ లోకమునకు వెల్లడించెను. అంత యయాతి యా 'షష్ఠిపూర్తి' కార్యక్రమమును నిర్వహించి వ్రత ప్రభావముచే దీర్ఘయువు కల్గి దేవయాని శర్మిష్ఠలతో కూడి పుత్ర పౌత్రుల పొంది అనేక దర్మకార్యముల నాచరించి కీర్తి సంపదలు పొందిన వాడాయెను. షష్ఠి పూర్తి కార్యక్రమమును యథాశక్తి నిర్వహించలేనివారు కూడ ఈ పై కథను అత్యంత శ్రద్ధాభక్తులతో వినినంత మాత్రమేననే ఆ ముష్మిక సుఖముల పొందగలరనుటలో సందేహము లేదు.

షష్ఠిపూర్తిలోని కొన్ని ముఖ్య ఘట్టములు :

శరీర శుద్ధ్యర్థం కేశశ్మ్రశులోమనఖం

స్నాన మహాసంకల్పం : మహానదులలో మృత్తికాస్నానం విధి ప్రకారేణ సంధ్యావందనాది కార్యక్రమాలు.

కర్తా పత్న్యా సహమంగళస్నానం

అఖండ దీపారాధన

పుణ్యాహవాచనం

నాందీ దేవతాహ్వానం

మృత్యుంజయ జపహోమం

తిల హోమం

సూర్య నమస్కారాలు.

దశదానాలు - గోదానాలు - భూదానాలు - మహిష దానం - గజదానం - లవణదానం - షోడశ మహాదానాలు మరియు షష్టి సంఖ్యాక ప్రతిమా దానాలు. నక్షత్ర పూర్వక నవగ్రహ దానాలు.

బ్రాహ్మణులకు బంధువులకు మృష్టాన్న దానాలు. ఇతరములైన ఇష్టపూర్వక దానాలు - తర్వాత తాంబూల దానాలు నిర్వర్తించాలి.

తదుపరి ఈశాన్య ప్రదిక్షణ క్రమంలో అరువది స్వర్ణ ప్రతిమలు మంటప మధ్యలో ఉమామహేశ్వర కలశం ప్రతిష్ఠిస్తారు.

గంగానది మొలు అన్ని నదులలోని నీరు సముద్ర జాలలతో పుణ్యసానాలు.

ఆది దేవతా ప్రత్యది దేవతాదులతో సమస్త గ్రహాలకు ఆహ్వానం.

అశ్వత్థామా చిరంజీవీ దీర్ఘమాయుర్దదాతుమ్ అంటూ తతర్పిత స్సప్త చిరజీవి పూజాకార్యక్రమం.

మాస, తిథి, దశరుద్ర, నక్షత్ర దేవతా యోగదేవతా - కరణదేవతా రాశిదేవతా ధ్యానాలు - ఆదిత్యాది నవగ్రహ పూజాకార్యక్రమాలు.

ద్వాదశాదిత్య పూజలు జరిపించవలెను.

తర్వాత హోమకార్యక్రమములు చిరంజీవి ప్రభవాది హోమాలు.

హోమాలు తర్వాత శాంతి ప్రవచనాలు పూర్ణాహుతి. జరుపబడును.

చివరగా చేయవలసినది

ఏతాని దద్యాద్విప్రే భ్యో యదా విభవ మాదరాత్ ।

శ్రేష్టులైన బ్రాహ్మణులకు ఉచితరీతి యదాశక్తి సత్కరింపవలెను.

దేనేభ్యోధ విశేష్టేభ్యో భూరిదానం ప్రకల్పయేత్ ।

యుక్తులు శ్రేష్టులైన వారి దక్షిణలు సమర్పించవలెను.

బంధుబి స్సహభుంజేత

హరిం స్మృత్వా సుఖేభవేత్ ।

బంధువుల విందు వినోదాలతో గూడి ఆనందంగా గడపవలెను.

ఈ విధంగా షష్టిపూర్తి కార్యక్రమమును యథావక్తి నిర్వహించి సర్వారిష్ట దోషములను జయించి వంద సంవత్సరములు సుఖములు బడయుదురు గాక.

పూర్ణమిదం.

ఉగ్ర-భీమ రథ శాంతి

(షష్ట్యబ్దపూర్తి, సప్తత్యబ్దపూర్తి శాంతి కల్పము)

సంకలనము

ఆచార్య శ్రీ వడ్లమూడి వెంకటేశ్వరరావు

ఉగ్రరథ దేవతా మండలము



సర్వస్వామ్య సహితము

ప్రథమ ముద్రణ:
ప్రభవ ఉగాది : మార్చి 1987
ప్రతులు - 1000

ద్వితీయ ముద్రణ :
వ్యయ శ్రావణ పూర్ణిమ : ఆగష్టు 2006
ప్రతులు - 1000

తృతీయ ముద్రణ :
జయ ఫాల్గుణ పూర్ణిమ, మార్చి 2015
ప్రతులు - 1000

వెల : 80/-

ప్రతులకు :
వి.వేంకటేశ్వరరావు M.Sc
వైస్‌ప్రిన్సిపాలు(రి), హిందూకాలేజి
శ్రీకల : 6-3-81, అరండల్‌పేట,
గుంటూరు - 522 002
ఫోన్ : **0863 -2232233, 94407 97997**

వి. మదనమోహనరావు
ప్లాట్ నెం.: 131 సాయికృప ఆఫీసర్స్ కాలనీ,
యాప్రాల : సికింద్రాబాదు-500 087
ఫోను : **96182 27363**

శ్రీ సాయిగణేష్ బుక్ హౌస్
ప్లాట్ నెం. 124, హనుమాన్‌టెంపుల్ ఎదురు,
రామకృష్ణాపురం, కొత్తపేట,
హైదరాబాద్ - 500 035
ఫోను : **99496 60465**

ప్రస్తావన

శుద్ధ స్ఫటిక సంకాశం సచ్చిదానంద విగ్రహమ్
దాతారం సర్వకామానాం కామేశ్వర ముపాస్మహే॥

[illegible]చక్రములోని గ్రహములన్నియు తమ తమ కక్ష్యలలో చారవశమున [illegible] అరువది సంవత్సరములకు సుమారు తామున్న స్థానమునకే జేరును. [illegible] జన్మించిన నాటి జాతకచక్ర గ్రహ సంపత్తి మరల 60 సంవత్సరముల [illegible] వచ్చునాటికి ఏర్పడుట వలననే షష్ట్యబ్ద పూర్తికి ప్రాముఖ్యత గల్గినది. [illegible] వత్సరమున ప్రతివారు ఉగ్రరథడను మృత్యువ్రాతకు ఇట్లే 70 [illegible]రముల వయస్సు వచ్చునాటికి భీమరథుడను మృత్యుదోషమునకు [illegible] కాగలడని ఆగమవాక్యము, శివ, శౌనక, బోధాయ నోక్తములయిన ఆగమ[illegible]ముల ద్వారా శాంతికర్మ నాచరించుటచే తదపమృత్యునివారణ గల్గుటయే [illegible] సర్వతోముఖ శ్రేయస్సునందగలరు.

ఉగ్రరథ శాంతి అను షష్ట్యబ్ద పూర్తి కల్పమునకు ప్రమాణము నిర్ణయ [illegible] గ్రంథమునందలి శైవాగమము. దీని ననుసరించియే శిష్యులు తత్తద్దేవతా [illegible] విన్యాసనముజేసి శాంతిక్రియ జరుపుకొనుచున్నారు. ఈ తంత్రమునకు [illegible] సంపత్తి జోడించి అస్మత్పూజ్య గురుపాదులు శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష [illegible]పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీస్వామి వారు సంస్కరించిరి. [illegible] వారుపదేశించిన దానినే విద్యారణ్య వేద భాష్యము, గుణనికా దీధితి, [illegible]సంహితాది వైదికాగమ గ్రంథార్గత విశేషములతో పరిపూర్ణముగా వైదిక, [illegible] పూర్వద్వయమున సుగమమైన రీతిలో పరిష్కరించి ప్రచురించడమైనది.

ఉగ్రరథశాంతి గ్రంథముద్రణ ఆస్తిక్యవర్యుల అభిమానంతో రెండవ [illegible]యము చేయనవసరమైనది. అందుకొరకై ఈసారి భీమరథశాంతి [illegible] కూడ జతచేసి ప్రచురించబడింది. ఈ రెండు శాంతిక్రమాలను [illegible] తగు అవకాశం ఉన్నంతవరకు నిర్వహించి మృత్యుంజయుని [illegible] పాత్రులు కాగలరు.

ఇట్లు
బుధజన విధేయుడు
ఆచార్య శ్రీ వడ్లమూడి వేంకటేశ్వరరావు

ఉగ్ర -భీమ రథ శాంతులకు కావలసిన వస్తు సముదాయము

పసుపు, కుంకుమ
గంధము
అగరుబత్తి
పూజా సామాగ్రి
కర్పూరము
తమలపాకులు, వక్కలు
ఖర్జూరములు
కొబ్బరికాయలు
పండ్లు, పూలు
ఎండుద్రాక్ష
తేనె, ఆజ్యము
పంచామృతములు
పంచ గవ్యములు
పంచ పల్లవములు
(రావి, మేడి, మఱ్ఱి, జువ్వి, మామిడి)
పంచ త్వక్కులు
దశమృత్తికలు
నవధాన్యములు
దూర్వా

ఉగ్రరథ మంటపమునకు

బియ్యము, ధాన్యము
తిలలు, మినుములు
నవగ్రహ ధాన్యములు
దశదానములు

దుర్దానములకు

ఆయఃపిండి, కార్పాన లవణ తిల
కంబళ తైల, గుడములు
యజమానుల దీక్షా వస్త్రములు
బ్రాహ్మణ దీక్షా వస్త్రములు
ధోవతుల చాపు 1
ఉత్తరీయములు 2
తుండ్లు 3
రెవిక గుడ్డలు 2
దారపుబంతి
బృహత్కలశ 1
శతఛిద్రకలశ 1
మూకుల్లు
ఆజ్యపాత్ర
గ్రహసమిధలు
పూర్ణాహుతి ద్రవ్యములు

ఉగ్రరథశాంతికి

చిన్న కలశలు 70
చేతిరుమాలలు 72
బంగారు ప్రతిమ 1
వెండి దేవతా ప్రతిమలు 72

భీమరథశాంతికి

కలశలు 24
చేతిరుమాలలు 24
బంగారు ప్రతిమ 1
వెండి ప్రతిమలు 24

అథ ఉగ్రరథ శాంతిః

శ్రీ గురుభ్యో నమః

శ్రీమహాగణాధిపతయే నమః

అథాత ఉగ్రరథ శాంతిం వ్యాఖ్యాస్యామః

జన్మాది షష్టితమ వర్ష ప్రవేశే జన్మనక్షత్రే అనుకూలనక్షత్రే వా శుభదివసే కర్తా పత్న్యాసహ మంగళస్నానం కృత్వా వస్త్రాభరణాదిభిరలంకృత్య దేవాలయే నదీతీరే పుణ్యదేశే స్వగృహే వా ఐశాన దిగ్భాగే రంభస్తంభాది శోభితం విచిత్ర వస్త్రవితానితం దివ్యకుసుమాలంకృతం మండపం కృత్వా గోమయేనా నులిప్య రంగ వల్యాదిభిరలంకృత్య స్వస్తివాచకై ర్నానావిధ దివ్యవాదిత్ర ఘోషైశ్చ మండపం ప్రవిశ్య విప్రైః పుణ్యాహం వాచయిత్వా నాందీం కృత్వా మహాసంకల్పం కుర్యాత్।

అథ సంకల్పః

అస్య శ్రీ మదాది + + + ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ మమ జననాది షష్టితమ వర్ష ప్రవేశేన యో దోషస్సమజని తద్దోష పరిహారార్థం యక్ష్య మాణ తత్తద్దేవతా ప్రసాదేన సర్వారిష్ట పరిహారద్వారా సర్వాభీష్ట సిద్ధ్యర్థం, మమ జన్మ నక్షత్ర జన్మరాశివశాత్ నామనక్షత్ర నామరాశివశాత్ జన్మానుజన్మ త్రిజన్మ నక్షత్రవశాత్, అంగగ్రహ వశాత్ గోచారగ్రహవశాత్ వామ దక్షిణ వేధవశాత్ షణ్ణక్షత్ర గ్రహవశాత్ ఉపగ్రహవశాత్ భావగ్రహవశాత్ లత్తోపగ్రహవశాత్ సర్వతోభద్రవశాత్ జన్మలగ్నాది షడ్వర్గవశాత్ మహాదంశాంతర్దశా అంతరాంతర్దశా సూక్ష్మదశా ప్రాణ దశావశాత్ గ్రహచారవశాత్ కాలచక్రవశాత్ చ ప్రాప్త సకలారిష్ట పరిహారార్థం ఆదిత్యాది నవగ్రహేషు యేయే గ్రహా అరిష్ట స్థానేషు స్థితాః తై స్తైః గ్రహైః క్రియమాణ కరిష్యమాణ అగామి సూచిత దుష్టారిష్టపరిహార ద్వారా శుభస్థాన స్థిత ఫలావాప్త్యర్థం ఆధ్యాత్మికాధి దైవికాధి భౌతిక భౌమా న్తరిక్ష దివ్య మహోత్పాత దుస్స్వప్న శకునాది అద్భుతాగామి దుష్టారిష్ట పరిహారద్వారా ఆయురభి వృద్ధ్యర్థం. పరమంత్ర పరయంత్ర పరతంత్ర విచ్ఛేదన పూర్వక శత్రు పలాయనార్థం సమ్ముఖోన్ముఖ లత్తోపగ్రహ రాశి నక్షత్ర తిథి వార క్రూర సర్వక్రూరగ్రహ వేధవశాత్, అష్టకవర్గ భావబలవశాత్ మాస బలవశాత్ పక్షబలవశాత్ సంక్రాంతి గ్రహణ ఉల్కాపాతవశాత్ నిత్యగ్రహ బలవశాత్ తాత్కాలిక గ్రహ బలవశాత్ నానాచక్రభావ బలవశాత్ చ ప్రాప్త సకల దోష నివృత్త్యర్థం సకల సంపత్సమృద్ధ్యర్థం, ఆదిత్యాది గ్రహముఖ పురస్సరం ఉగ్రరథ శాంతి కర్మ కరిష్యే॥ – ఇతి సంకల్ప్య

అథ రక్షాబంధనం ధృత్వా ఋత్విగ్వరణం కుర్యాత్॥ యథా-

అత్ర ప్రథమతః ఆచార్యం - " అస్మి న్నుగ్రరధ శాంతి కర్మణి ఆచార్యం త్వా ముహం వృణే" - ఇతి వృణీయాత్.

ఆచార్య :- "వృతోస్మి కరిష్యామి" ఇతి ప్రతవదేత్. తమాచార్యం గంధాధిభి సంపూజ్య

శాంత్యా ముగ్రరధాఖ్యాయాం సర్వకర్మసు కోవిదం
ఆచార్యం ఫలదాతారం వృణే త్వాం ద్విజ సత్తమ. ఇతి ప్రార్ధయేత్

తతః బ్రహ్మాణంవృత్వా----

యథా చతుర్ముఖో బ్రహ్మా శక్రాదీనాం ప్రజాపతిః
తథా త్వం మమ యజ్ఞేస్మిన్ బ్రహ్మా ద్విజపతే భవ॥

- ఇతి ప్రార్ధయేత్

అథ హోతారం ఉపహోతారం చ క్రమేణ యథా పూర్వం వృత్వా, మంత్రజపే హోమవిధౌ చ యథోచితం ఋత్విజో వృణీ యాత్, ఏవం చతుర్వేదజప సూర్య నమస్కార రుద్రాభిషేక వృక్షరాజ (అశ్వత్థ) ప్రదక్షిణార్థం చ ఋత్విజో వృత్వా దుకూలాద్యైః గంధాదిభి శ్చ తాన్ యథా సంభవం పూజయేత్॥

అథ కలశ సంస్కారాః

భూమ్యోపరి దర్భాన్ సంస్తీర్య తదుపరి సర్వాన్ కలశాన్ సంస్థాప్య
మంత్రేణైకేన సంస్కుర్యాత్ యథా ॥-

1. ఆకలశేషు ధావతి స్యేనో వర్మ విగాహతే అభిద్రోణా కని క్రదత్

- ఇత్యభిమంత్ర్య

2. తన్తుం తన్వన్రజసో భానుమన్విహి జ్యోతిష్మత ః పథో రక్ష ధియా కృతాన్।
అనుల్బణం వయత జోగువామ పోమనుర్భవ జనయాదైవ్యం జనమ్॥

- ఇతి తంతు నావేష్ట్య

3. గంధ ద్వారాం ... ... శ్రియం - గంధం విలిప్య

4. ధూరసి ధూర్వ ధూర్వన్తం ధూర్వతం యోస్మాన్ధూర్వతి తం
ధూర్వయం వయం ధూర్వామః ॥ -ఇతి ధూపయిత్వా

5. ఆపో అస్మా న్మాతరః శున్ధతు ఘృతేన నో ఘృతపువః పునన్తు విశ్వ మస్మ
త్ప్రవహన్తు రిప్ర ముదాభ్యః శుచి రాపూత ఏమి ॥ - ఇత్యుదకమాపూర్య

6. గంగే చ యమునే కృష్ణే గోదావరి సరస్వతి
నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు ॥
ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రి స్తోమగ్ం సచతా పరుష్ణియా ।
అసిక్నియా మరుద్వృధే వితస్తయాఽఽర్జీకీయే శృణుహ్యా సుషో మయా ॥
ఆపో వా ఇదగ్ం సర్వం విశ్వాభూతా న్యాపః ప్రాణా వా
ఆపః పశవ ఆపోఽన్న మాపోఽమృత మాప స్సమ్రా
డాపో విరాడాప స్స్వరాడాప శ్ఛందాగ్ం స్యాపో
జ్యోతీగ్ంష్యాపో యజూగ్ంష్యాప స్సత్యమాప స్సర్వా
దేవతా ఆపో భూర్భువస్సువ రాప ఓమ్ ॥ - ఇత్యుదక మభిమంత్ర్య

7. ఓం భూర్భువస్సువరోం - ఇత్యక్షతా న్నిక్షిప్య

8. యా జాతా ఓషధయో దేవేభ్య స్త్రియుగ్ం పురా ।
మందామి బభ్రూణా మహగ్ం శతం ధామాని సప్త చ ॥
శతం వో అంబ ధామాని సహస్ర ముత వో రుహః । అధా
శతక్రత్వో యూయ మిమం మే అగదం కృత ॥ - ఓషధీ న్నిక్షిప్య

9. ఓషధయ స్సంవదం తే సోమేన సహ రాజ్ఞా । యస్మై
కరోతి బ్రాహ్మణ స్తగ్ం రాజన్పారయామసి॥ - పంచ త్వచః

10. అశ్వత్థేవో నిషదనం పర్ణేవో వసతిః కృతా। గోభాజ
ఇత్కిలాసథ యత్స నవథ పూరుషమ్॥ - పంచ పల్లవాః

11. కాండా త్కాండా త్ప్రరోహ న్తీ పరుషః పరుషః పరి
ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేన చ। యా
శతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి। తస్యా స్తే
దేవీష్ట కే విధేమ హవిషా వయమ్॥ - ఇతి దూర్వాం

12. ధాన్యమసి ధినుహి దేవాన్ ప్రాణాయ త్వా పానాయ
త్వా వ్యానాయ త్వా దీర్ఘామను ప్రసితి మాయుషేధాం॥ - ధాన్యాని

ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేన శత బాహునా।
మృత్తికే హన మే పాపం యాన్మయా దుష్కృతం కృతం॥ - దశ మృదః

గంధ ద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం।
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మిహోపహ్వయె శ్రియం ॥
- గంధం నిక్షిప్య

అభి రత్నాని దాసుషే సువాతి సవితా భగః తం
భాగం చిత్ర మీమహే॥ -నవరత్నాని

హిరణ్య రూపస్య హిరణ్య స్సందృగపాన్నపాత్సదు
హిరణ్య వర్ణః హిరణ్యయా త్పరియోనే షద్యా
హిరణ్యదాద దత్యన్న మస్మై ॥ -హిరణ్యం

ఆప్యాయస్వ సమేతు తే విశ్వత స్సోమ వృష్టియం।
భవా వాజస్య సంగధే ॥ -గోక్షీరం

దధి క్రావణ్ణో అకారిషం। జిష్ణో రశ్వస్య వాజినః
సురభినో ముఖాకర త్ప్రణ ఆయూగ్ంషి తారిషత్॥ -గోదధి

శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవ స్సవితోత్పునా
త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్య రశ్మిభిః॥ -గో ఘృతం

మధు వాతా ఋతాయతే మధు క్షరన్తి సింధవః।
మాధ్వీర్న స్సంత్వోషధీః। మధు నక్త ముతోషసి మధు
మత్పార్థివగ్ం రజః। మధు ద్యౌ రస్తు నః పితా।
మధు మాం నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః।
మాధ్వీ ర్గావో భవంతు నః॥ -ఇతి మధు

స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ
సుహవీతు నామ్నే ॥ స్వాదు ర్మిత్రాయ వరుణాయ
వాయువే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః -ఇతి శర్కరా

పుష్పావతీః ప్రసూవతీః ఫలినీ రఫలా ఉత।
అశ్వా ఇవ సజిత్వరీర్వీరుధః పారయిష్ణవః ॥ -ఇతి పుష్పాణి

23. యాః ఫలినీ ర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః ।
బృహస్పతి ప్రసూతా స్తా నో ముంచంత్వగ్ంహ సః ॥ -ఇతి ఫలం

24. పునన్తు మా దేవజనాః । పునన్తు మనవో ధియా ।
పునన్తు విశ్వ ఆయవః జాతవేదః పవిత్రవత్ ।
పవిత్రేణ పునాహి మా । శుక్రేణ దేవ దీద్యత్ । అగ్నే
క్రత్వా క్రతూగ్ రను ॥ -కుశ గ్రంథిం

25. యువం వస్త్రాణి పీవసా వసాథే । యువో రచ్ఛిద్రా
మన్తవో హ సర్గాః । అవాతి రత మనృతాని విశ్వా
ఋతేన మిత్రా వరుణా సచేథే ॥ - వస్త్రేణాచ్ఛాద్య

సద్యో జాతాది పంచ, హగ్ంసః శుచిః, ప్రతిద్విష్ణు, త్ర్యంబకం, తద్విష్ణోః, విష్ణోర్యోనిం, ఆనందాద్యేవ, జోతిష్మతీం - ఇతికలానావాహయేత్ ॥

అథాగ్న్యుత్తారణ విధినా ప్రతిమా శుద్ధిం కృత్వా పంచామృత, పంచగవ్య శుద్ధోదకై స్తత్త న్మంత్రైః ప్రతిమాః సంస్కృత్య । కలశే దేవతా మంత్ర పూర్వకం ప్రతిమాం నిధాయ॥

ఓం భూః అముక మావాహయామి ।
ఓం భువః అముక మావాహయామి ।
ఓం సువః అముక మావాహయామి ॥
ఓం భూర్భువస్సువః అముక మావాహయామి ॥

- ఇతి తత్త ద్దేవతా నావాహ్య । 'అసునీతే' తి ప్రాణప్రతిష్ఠాం కుర్యాదితి సర్వత్రా నుసరణీయః॥

అథ ఉగ్రరథ మండప నిర్మాణ విధిః

అథాచార్యః - గ్రహ మండపం నిర్మాయ యథా విధి గ్రహా నావాహ్య పూజయేత్। గ్రహమండపా త్పశ్చిమే నిరృతిభాగే వా భూమౌ శ్రీకలాయంత్రం విలిఖ్య

"స్యోనా పృథివీ..........॥"
"సహస్ర శీర్షా పురుషః...................
......................అబధ్న న్పురుషం పశుం॥"

- ఇతి ఋక్సప్తకేన చ భూమిం సంప్రార్థ్య॥" యేన తోకాయ..." ఇతి మంత్రేణ

ఏకభారమితం భార పంచకం వా యథా శక్తి ధాన్య రాశిం నిక్షిప్య చతురశ్రం కృత్వా నూతన వస్త్రేణాచ్ఛాద్య తదుపరి తదర్ధం తండులరాశిం నిక్షిప్య నూతన వస్త్రేణాచ్ఛాద్య తదుపరి తదర్ధం తిలరాశిం నిక్షిప్య తదుపర్యష్టదళ పద్మం విలిఖ్య తన్మధ్యే హ్రీంకారం విన్యస్య తదుపరి కలశాన్ తత్తత్ స్థానేషు తూష్ణీం సంస్థాపయేత్ తథాహి॥

అథ కలశ విన్యాసః

హ్రీంకార మధ్యే ప్రధానకలశం సంస్థాప్య తద్దక్షిణే త్వధి దేవతా కలశం, ఉత్తరే ప్రత్యధి దేవతా కలశం చ స్థాపయేత్। ఏతత్కలశత్రయ పరితః నవ చిరజీవినః విన్యసయేత్। ప్రధానస్య ప్రాగ్భాగే ఏక మబ్దకలశం తద్దక్షిణే యుగకలశం, ఉత్తరే కల్ప కలశం చ స్థాపయేత్॥ ఏతేషాం పరితః ప్రాదక్షిణ్యేన అయన ఋతు మాస పక్ష తిథి వార నక్షత్ర యోగ కరణ ఇతి నవ కలశాన్ సంస్థాపయేత్ । ప్రధానస్య ఆగ్నేయభాగే వసుకలశం, తద్దక్షిణే రుద్రకలశం చ విన్యసేత్ । ప్రధానస్య నిరృతిభాగే క్షేత్రకలశం సంస్థాప్య తతః ప్రధానపశ్చిమే ఉదగపవర్గం బ్రహ్మాదీన్ సప్త, తేషాం పూర్వే రాశికలశం తత్పూర్వే ఉదగపవర్గం నదీజలధీ కలశద్వయం సంస్థాపయేత్॥

ప్రధానస్య వాయవ్యభాగే మరుత్కలశం తత్పూర్వే పంచ బ్రహ్మ కలశం చ స్థాపయేత్। ప్రధాన స్యోత్తరే ఆదిత్యాది గ్రహకలశా న్నవ విన్యసేత్। ప్రధానస్య ఈశానభాగే ద్వాదశాదిత్య కలశం, తత్పూర్వే మృత్యుంజయ కలశం, ఉత్తరే అశ్వినీ దేవ కలశం చ స్థాపయేత్।

సప్త బ్రహ్మకలశానాం పశ్చిమే సంధ్యాకలశం తత్ ప్రాగ్దక్షిణో త్తర పశ్చిమ దిక్షు చతుర్వేద కలశాన్, వేదానాముత్తరే విశ్వే దేవ కలశం చ స్థాపయేత్ ।

పూర్వాద్యష్ట దిక్షులోకపాల కలశాన్, ఇంద్రస్య పురత ఆకాశ కలశం, వరుణస్య పృష్ఠే మహీ కలశం చ విన్యసేత్ । విదిక్ష్వంతరే చతస్రో వరుణ కలశాన్ సర్వేషాం (అగ్రేస్యాపి) పురతః శతచ్ఛిద్ర కలశం సంస్థాపయేదిత్యుగ్రరథ మండప దేవతా కలశ విన్యాసః

అథ దేవతా స్థాపనమ్॥

హ్రీంకార మధ్యోప నివేశిత ప్రధాన కలశే "పరంమృత్యో"

- ఇతి మంత్రేణ ప్రతిమాం నిధాయ

పరం మృత్యో అను పరేహి పంథాం యస్తే స్వ ఇతరో దేవ యానాత్। చక్షుష్మతే శృణ్వతే తే బ్రవీమి మా నః ప్రజాగం రీరిషో మోత వీరాన్॥

ఓం భూః మృత్యు మావాహయామి।

ఓం భువః మృత్యు మావాహయామి।

ఓం సువః మృత్యు మావాహయామి।

ఓంభూర్భువస్సువః మృత్యు మావాహయామి॥

– ఇత్యావాహ్య । అసునీతేతి ప్రాణాన్ ప్రతిష్ఠాప్య । పంచోప చారై స్సంపూజయేత్॥

౨ తద్ద క్షపార్శ్వ నివేశిత ఉగ్ర కలశే " స్తుహి శ్రుతం"

– ఇతి మంత్రేణ ప్రతిమా నిధాయ

స్తుహి శ్రుతం గర్త సదం యువానం మృగం న భీమ ముపహత్ను ముగ్రం । మృడా జరిత్రే రుద్ర స్తవానో అన్యంతే అస్మన్ని వపంతు సేనాః॥

ఓం భూః ఉగ్ర మావాహయామి ।

ఓం భువః ఉగ్ర మావాహయామి ।

ఓం సువఃఉగ్ర మావాహయామి ।

ఓం భూర్భువస్సువః ఉగ్ర మావాహయామి ॥

– ఇత్యావాహ్యః । ప్రాణ ప్రతిష్ఠాం కృత్వా పంచోపచారైః పూజయేత్

3 తదుత్తరే మృత్యుంజయ కలశే " త్ర్యంబక" మంత్రేణ ప్రతిమాం నిక్షిప్య

త్ర్యంబకం యాజామహే సుగంధిం పుష్టి వర్ధనం ।

ఉర్వారుక మివ బంధనాన్మృత్యోర్ముక్షీయ మాఽమృతాత్

ఓం భూః మృత్యుంజయ మావాహయామి

ఓం భువః మృత్యుంజయ మావాహయామి ।

ఓం సువః మృత్యుంజయ మావాహయామి ।

ఓం భూర్భువస్సువః మృత్యుంజయ మావాహయామి ॥

– ఇత్యావాహ్య । ప్రాణాన్ ప్రతిష్ఠాప్య పంచోపచారైః పూజయేత్ ॥

తత్పరితః చిరజీవినః ప్రాగాది ప్రాదక్షిణ్యేన ఏకైకస్మిన్ కలశే క్రమేణ

౧ బ్రహ్మ సూత్రోజ్జ్వల భుజో రాజ త్కృష్ణాజి నాసనః।

అశ్వత్థామా చిరంజీవీ దీర్ఘమాయు ర్దదాతు మే॥

ఓం భూః అశ్వత్థామ మావాహయామి - ఇత్యాది ప్రాణ ప్రతిష్ఠా పూజా చ

బలిః పాతాళ నిలయో ధనుర్బాణధరో నృపః ।
విష్ణుపాదాంకిత శిర శ్చిరంజీవీ ప్రసీదతు ॥
ఓం భూః బలినమావాహయామి - ఇత్యాది ప్రాణప్రతిష్ఠా, పూజా చ

వ్యాస స్సమస్త ధర్మాణాం వక్తా మునివరేడితః ।
చిరంజీవీ దీర్ఘమాయుర్దదాతు జటినో మమ ॥
ఓం భూః వ్యాసమావాహయామి - ఇత్యాది ప్రాణప్రతిష్ఠా, పూజా చ,

హనుమా న్రామ పాదాబ్జ సంగీ వర్ణివరః శుచిః ।
శాంతివనో పహర్తా చ రోగ శాంతిం దదాతు మే ॥
ఓం భూః హనూమంతమావాహయామి - ఇత్యాది ప్రాణప్రతిష్ఠా పూజా చ

విభీషణో ధర్మపరో రామార్చన పరాయణః ।
దదాతు చిరజీవిత్వం చిరజీవీ జితేంద్రియః ।
ఓం భూః విభీషణ మావాహయామి -ఇత్యాది ప్రాణప్రతిష్ఠా, పూజా చ

కృపః కృపాపయోరాశి స్తపస్వీ చీర వస్త్రధృత్ ।
వితనోతు ప్రసన్నాత్మా యావజ్జీవ మరోగతామ్ ॥
ఓం భూః కృపమామా వాహయామి - ఇత్యాది ప్రాణ ప్రతిష్ఠా పూజా చ

పరశూజ్జ్వల హస్తాబ్జో జటామండల మండితః
దదాతు చిరజీవిత్వం ప్రసన్నాత్మా భృగూద్వహః
ఓం భూః పరుశురామ మిత్యాది, ప్రాణ ప్రతిష్ఠా, పూజా చ

మార్కండేయో మహర్షిర్మే మృత్యుంజయ పదాశ్రితః
వితనోతు దీర్ఘమాయుః ప్రసన్మాత్మా జితేంద్రియః
ఓం భూః మార్కండేయమావాహయామి - ప్రతిష్ఠా పూజా చ

మహానృసింహ భక్తో మే ప్రహ్లాదో రాక్షసేశ్వరః
దదాతు చిరజీవిత్వం యావజ్జీవ మరోగతామ్ ।
ఓం భూః ప్రహ్లాద మావాహయామి -ప్రతిష్ఠా, పూజా చ

అబ్ద కలశ స్థాపనమ్

ప్రధానస్య ప్రాగ్భాగే అబ్దకలశే జన్మాబ్దాది షష్ట్యబ్దా నావాహ్య ప్రాణాన్ ప్రాతిష్ఠాప్య పూజయేత్॥ యథా --

1. అక్షాద్యంకిత పాణి పద్మ మభయం చిన్ముద్రికాం హస్తయో
ర్బిభ్రాణం చతురాననం ప్రవికచ త్పద్మాసనాంతః స్థితమ్
వక్షోభాగ విరాజమాన విశద శ్రీబ్రహ్మ సూత్రో జ్జ్వలం
వందేహం ప్రభవాభిదం కమలజం శ్రేయోభి వృద్ధిప్రదం ।
ఓం భూః ప్రభవాబ్ద దేవతాం కమలజ మావాహయామి - ఇత్యాది

2. భాస్వత్కిరీటం వర చక్ర శార్ఙ్గ గదాభి రామై స్సహితం చతుర్భిః ।
కరై రనంతాసన సన్నివిష్టం ధ్యాయే ద్రమేశం విభవాభిధానమ్ ॥
ఓం భూః విభవాబ్ద దేవతాం రమేశం .... మి - ఇత్యాది ।

3. జటిల మురగభూషా భూషతాంగం త్రినేత్రం
శశధర మకుటాన్తం వ్యాఘ్ర చర్మోత్తరీయమ్ ।
వృషవర కృత వాహం శుక్ల సంజ్ఞం గిరీశం
నమదమర మునీంద్రం శూలపాణిం నమామి ॥
ఓం భూః శుక్లాబ్ద దేవతాం శూలపాణిం....మి - ఇత్యాది ।

4. కరీంద్ర వక్త్రంకనదేక దంతో జ్జ్వలం ప్రమోదూత కృతాభిధానం ।
ప్రత్యూహ శాంతిప్రద మాఖు సంస్థం ధ్యాయే ధ్హృదబ్జే సతతం గణేశం ॥
ఓం భూః ప్రమోదూతాబ్ద దేవతాం గణేశ మా ....మి ఇత్యాది।

5. దంతీంద్ర వక్త్రాంక గతాం సుశక్తిం చతుర్భుజాం చంద్రకళావతంసాం ।
భక్తేష్ట పాథోనిధి పూర్ణ చంద్రం వందే ప్రజోత్పత్తి కృతాభి ధానం ॥
ఓం భూః ప్రజోత్పత్త్యబ్ద దేవతాం శక్తి మా . . . మి - ఇత్యాది ।

6. శక్త్యైకైక బాహుం శశధర మకుటం మయూర మారూఢం
ఆంగీరసాభిధానం షణ్ముఖ మీడేఽ మరేంద్ర సేనాన్యమ్ ॥
ఓం భూః ఆంగీరసాబ్ద దేవతాం షణ్ముఖ మా . . .మి - ఇత్యాది

7. చంద్రముఖీం చారుదృశాం కుక్కుట వాహాం గుహోద్భృతా మనిశం
శ్రీ ముఖ సంజ్ఞాం వల్లీం శ్రేయో వృద్ధి ప్రదామహంకలయే ॥
ఓం భూః శ్రీ ముఖాబ్ద దేవతాం వల్లీ మా . . . మి - ఇత్యాది ।

8. గౌరీం గిరీంద్ర తనయాం వృషవర సంస్థాం కలాధరాం శశినః
భావాఖ్యా మహ మీడే భవకుతుకాంభోధి పూర్ణచంద్రాం తామ్ ॥
ఓం భూః భావాబ్ద దేవతాం గౌరీ మా .. మి – ఇత్యాది ।

9. యువ సంజ్ఞా మహమీడే బ్రాహ్మీం బ్రహ్మాది వందితాంఘ్రి యుగామ్ ।
హంసవరారూఢాం తాం శమ్భు మనోహారి రూప సౌభాగ్యామ్ ॥
ఓం భూః యువాబ్ద దేవతాం బ్రాహ్మీ మా . . . మి – ఇత్యాది

10. మహేశ్వరీ హృదబ్జే విలసతు సతతం చ ధాతు సంజ్ఞా మే
2. చంద్రావతంస సహితా శ్రేయో వృద్ధిప్రదా సదా శంభోః ॥
ఓం భూః ధాత్వబ్ద దేవతాం మాహేశ్వరీ మా . . . . మి

11. కౌమారీ మహ మీడే సంపద్దాంత్రీం సదా శుకారూఢామ్
తా మీశ్వరాభిధానాం శంకర తోష ప్రదాం స్వరూపేణ ।
ఓం భూః ఈశ్వరాబ్ద దేవతాం కౌమారీ మా . . . మి. . .

12. బహుధాన్య నామ ధేయాం సతతం హృదయేన వైష్ణవీం కలయే ।
శంకర వామాంకస్థాం నమతా మిష్టార్థ దాయికా మనిశం ॥
ఓం భూః బహుధాన్యాబ్ద దేవతాం వైష్ణవీ మా. . . మి

13. వారాహీం ప్రణమామో ధూర్జటి హర్షాబ్ధి పూర్ణ చంద్రాంతాం
శ్రేయోభివృద్ధి దాత్రీం కృత నిజనామ్నీం ప్రమాథీతి ॥
ఓం భూః ప్రమాథ్యబ్ద దేవతాం వారాహీ మా. . . మి ।...

14. మాహేంద్రీం కలయామో విక్రమ సంజ్ఞాం వృషా సనారూఢాం
భాసుర చంద్ర కిరీటాం భక్తాభీష్ట ప్రదాం భియాం శాంత్యై ॥
ఓం భూః విక్రమాబ్ద దేవతాం మహేంద్రీ మా. . . . మి ।. . .

15. చాముండాం చారుతనూ మహమిహ వందే వృషాసనా రూఢాం
వృషు నామ్నీం సురవంద్యాం దైత్యకుల ధ్వంసకారిణీ మనిశమ్
ఓం భూః వృష్యబ్ద దేవతాం చాముండ మా. . . .మి ।

16. ఆరోగాహ్వాయ మీడేహం చిత్రభానుం సదా ముదే ।
తురంగమ వరారూఢం మకుటోజ్జ్వల మస్తకమ్ ॥
ఓం భూః చిత్రభాన్వబ్ద దేవతా మారోగ మా . . . మి ।.

17. ఆరోగ్య సిద్ధిదం నృణాం స్వభానుం భ్రాజ సంజ్ఞితమ్ ।
గజారూఢం లసత్ఖడ్గ ఖేట హస్తం నమామ్యహమ్ ॥
ఓం భూః స్వభాన్వబ్ద దేవతాం భ్రాజ మా. . . మి ।.

18. అంతర్హృదబ్జే సతతం కలయే పటరాహ్వయం ।
తారణం సూర్యగమనం శూలో ద్భాసికరం భజే ॥
ఓం భూః తారణాబ్ద దేవతాం పటర మా . . . మి ।. .

19. పతంగం పతగారూఢం పార్థివాహ్వయ మాశ్రయే ।
శంఖ చక్ర ధరం దివ్యం పీతాంబరమహం భజే ॥
ఓం భూః పార్థివాబ్ద దేవతాం పతంగ మా...మి ।..

20 స్వర్ణరం కోకిలారూఢం వ్యయ సంజ్ఞక మాశ్రయే ।
చంద్రావతంసం జటిలం త్రినేత్రం శూల భాసురం ॥
ఓం భూః వ్యయాబ్ద దేవతాం స్వర్ణర మా. . . మి ।...

21. సర్వజిత్సంజ్ఞకం వందే జ్యోతిషీమంత మిష్టదం ।
భుశుండీపాశ హస్తాబ్జం వ్యాఘ్రూరూఢం త్రిలోచనమ్ ॥
ఓం భూః సర్వజిదబ్ద దేవతాం జ్యోతిషీమంత మా... మి।..

22. విభాసనామకం భానుం సర్వధారి కృతాహ్వయమ్ ।
ఇష్ట ప్రాప్త్యై సదా వందే సప్తాశ్వ రథమాస్థితం ॥
ఓం భూః సర్వధార్యబ్ద దేవతాం విభాస మా...మి ।...

23. మేరు శృంగాసన స్థం తం విరోధికృత నామకం
కశ్యపం పంచవదనం దశహస్తం నమామ్యహమ్ ।
ఓం భూః విరోధ్యబ్ద కదేవతాం కశ్యప మా... మి ।...

24. రవిం వికృతి నామానం త్రిశీర్షం షడ్భుజం భజే ।
పన్నగేశ్వర మారూఢం చారు పీతాంబరావృతమ్ ॥
ఓం భూః వికృత్యబ్ద దేవతాం రవి మా . .. మి।...

25. సూర్యాభిధం ఖరం వందే చతుర్వక్త్రాష్ట హస్తకమ్ ।
ఖగవర్య సమారూఢం నీలాంబర సమావృతమ్ ॥
ఓం భూః ఖరాబ్ద దేవతాం సూర్య మా... మి ।..

26. భానుం నందన నామానం భాసా చారు పరిష్కృతం ।
మృగేంద్ర వాహనం పంచవక్త్రం దశభుజం భజే ॥
ఓం భూః నందనాబ్ద దేవతాం భాను మా... మి..

27. షణ్ముఖం ద్వాదశ భుజం వ్యాఘ్రవాహన మాశ్రితం ।
వ్యాఘ్ర చర్మాంబరం వందే ఖగం విజయ సంజ్ఞికమ్ ॥
ఓం భూః జయాబ్ద దేవతాం ఖగ మా. . . మి । ...

28. పూషణం జయ నామానం జయదం భక్త సంతతేః ।
శంఖ చక్రాంకిత కర ద్వంద్వం హృది సమాశ్రయే ॥
ఓం భూః జయాబ్ద దేవతాం పూషణ మా... మి...।

29. హంసవర్యాధి రూఢం తం వీణా మండిత హస్తకం ।
హిరణ్య గర్భం వందేహం మన్మధాఖ్య మనిష్టహమ్ ॥
ఓం భూః మన్మథాబ్దదేవతాం హిరణ్య గర్భ మా... మి ।...

30. మరీచిం దుర్ముఖాఖ్యానం మన్యుం మర్కట మాశ్రితమ్ ।
వివృతాస్యం జగద్భీతి దాయకం సంశ్రయే ముదా ॥
ఓం భూః దుర్ముఖాబ్ద దేవతాం మరీచి మా... మి ।...

31. ఆదిత్యం తేజసాం స్థానం హేవళంబి కృతా న్వయం ।
సప్త సప్తి సమారూఢం జగాతాం నేత్ర మాశ్రయే ॥
ఓం భూః హేవళంబ్యబ్ద దేవత మాదిత్య మా... మి ।...

32. విళంబి సంజ్ఞం మనసా సవితారం స్మరా మ్యహం ।
చాపబాణ ధరం దోర్భ్యాం తురంగవర వాహనమ్ ॥
ఓం భూః విళంబ్యబ్ద దేవతాం సవితార మా ... మి ।...

33. అర్కం వికారి నామానం కర్కశం క్రక చాయుధమ్ ।
క్రూర వ్యాఘ్ర సమారూఢ మేక నేత్రం నమామ్యహమ్ ॥
ఓం భూః వికార్యబ్ద దేవతా మర్క మా... మి ।..

34. భాస్కరం శార్వరీ సంజ్ఞం భాసా పూరిత దిఙ్ముఖం ।
చక్రో జ్జ్వలకరం వందే భాస్వద్రథ సమాశ్రయమ్ ॥
ఓం భూః శార్వర్యబ్ద దేవతాం భాస్కర మా... మి ।...

35. అగ్నిం నమామి సతతం జ్వాలామాలం తమోపహం।
అజారూఢం చతుర్హస్తం ద్విశీర్షం ప్లవ సంజ్ఞికమ్ ॥
ఓం భూః ప్లవాబ్ద దేవతా మగ్ని మా... మి । ...

36. జాతవేదస మీడేహం శుభకృన్నామకం సదా।
ఆందోళికా సమారూఢం ఖడ్గ ఖేటధరం శుభమ్॥
ఓం భూః శుభకృద్దేవతాం జాతవేదస మా... మి..

37. సహోజసం శోభకృతం నృణా మిష్టద మాశ్రయే ।
శిబికా వాహనారూఢం తోమరద్వయ పాణినమ్ ॥
ఓం భూః శోభకృద్దేవతాం సహోజస మా... మి...

38. అజిరాప్రభు మీడేహం క్రోధీతి కృత నామకం ।
గోరథారూఢ మినిశం కుంతోజ్జ్వల కరాంబుజమ్
ఓం భూః క్రోధ్యబ్ద దేవతా మజిరాప్రభు మా ... మి ।..

39. వైశ్వానరం భజే నిత్యం విశ్వావసు కృతాన్వయమ్ ।
నరవాహన సమారూఢం ఖడ్గ ఖేటధరం విభుమ్ ॥
ఓం భూః విశ్వావస్వబ్ద దేవతాం వైశ్వానర మా...మి ।...

40. పరాభవాహ్వయం వందే నర్యాపస ముదర్చిషం ।
ఉత్తుంగ తురగారూఢం పరశూజ్జ్వల పాణినమ్ ॥
ఓం భూః పరాభవాబ్ద దేవతాం నర్యాపస మా... మి ।

41. పం క్తిరాధస మీడేగ్నిం ప్లవంగ ఇతి విశ్రుతం ।
శ్వేతాశ్వ వాహనారూఢం శార్ఙ్గ బాణ ధరం సదా ॥
ఓం భూః ప్లవంగాబ్ద దేవతాం పంక్తిరాధస మా... మి ।

42. విసర్పిణం హుతవహం కీలకాహ్వయ మాశ్రయే ।
ఉత్తుంగ గజమారూఢం శూలోజ్జ్వల కరాంచలమ్ ॥
ఓం భూః కీలకాబ్ద దేవతాం విసర్పిణ మా... మి । ...

43. మత్స్యమూ ర్తిం హరిం వందే శిరసా సౌమ్య సంజ్ఞకమ్ ।
శంఖ చక్రోజ్జ్వల కరం భక్తాభీష్ట ప్రదాయకమ్ ॥
ఓం భూః సౌమ్యాబ్ద దేవతాం మత్స్యమూ ర్తి మా... మి ।...

[illegible] ముహం వందే మందరాచల ధారిణం ।
[illegible] శార్ఙ్గ హ స్తం సాధారణ కృతా హ్వాయమ్ ॥

ఓం భూః సాధారణాబ్ద దేవతాం కూర్మ మా... మి ।...

[illegible]రూఢ మహీభాగం క్రోడరూపధరం హరిం ।
[illegible]యదం వందే విరోధికృదితి శ్రుతమ్ ॥

ఓం భూః విరోధికృదబ్ద దేవతాం వరాహ మా ... మి ।...

[illegible] తనుం వందే హరిం స్తంభ విదారణం ।
[illegible] హర్షదాతారం పరీధావి కృతాహ్వాయమ్ ॥

ఓం భూః పరీధావ్యబ్ద దేవతాం నృసింహ మా... మి । ...

[illegible]ల కరం వందే హరిం వామన రూపిణం ।
[illegible]తారణకరం ప్రమాదీచ కృతాహ్వాయమ్ ॥

ఓం భూః ప్రమాదీచాబ్ద దేవతాం వాయన మా... మి । ...

[illegible]నంద జనకం సీతావల్లభ మాశ్రయే
[illegible] నంద నామానం ధృత కోదండ మార్గణమ్ ॥

ఓం భూః ఆనందాబ్ద దేవతాం రామ మా... మి । ...

[illegible] ప్రోజ్జ్వల కరం జటా మండల మండితం
[illegible]వం రామ మాశాసే రాక్షసాభిద మంజసా ॥

ఓం భూః రాక్షసాబ్ద దేవతాం భార్గవరామ మా... మి । ...

[illegible] కరాంభోజం నీలాంబర సమావృతమ్ ।
[illegible] ముహం వందే నళాహ్వాయ మహర్నిశమ్ ॥

ఓం భూః నళాబ్ద దేవతాం బలరామ మా... మి । ...

[illegible] పింగళ నామానం బర్హి బర్హోజ్జ్వలా కృతిం ।
[illegible] జ్జ్వల కరం నృత్యంతం హృది సంశ్రయే ॥

ఓం భూః పింగళాబ్ద దేవతాం కృష్ణ మా... మి । ...

[illegible] కృతం ద్వేషం కాళయుక్తి కృతాహ్వాయం ।
[illegible] కర్కమారూఢం ధనుర్బాణ ధరం సదా ॥

ఓం భూః కాళయు క్త్యబ్ద దేవతాం కల్కిన మా... మి । ...

53. సిద్ధార్థి కృత నామానం బుద్ధాకృతి మహం భజే ।
నగ్నం విరూప వపుషం స్త్రీ ప్రధర్షణ కారణమ్ ॥
ఓం భూః సిద్ధార్థ్యబ్ద దేవతాం బుద్ధ మా... మి ।

54. దుర్గాం విపత్తి ధుతయే రౌద్రీతి కృత సంజ్ఞకామ్ ।
ధ్యాయామి దైత్య హంత్రీం తాం రక్తా స్వాదన తత్పరామ్ ॥
ఓం భూః రౌద్ర్యబ్ద దేవతాం దుర్గా మా... మి ।

55. యాతుధానం వక్రముఖ మేకాక్షం దారుణాకృతిం ।
ధ్యాయా మ్యనిష్ట శాంత్యర్థం దుర్మతీతి కృతాహ్వయమ్ ॥
ఓం భూః దుర్మత్యబ్ద దేవతాం యాతాధాన మా... మి । ...

56. దుందుభీతి కృతాఖ్యానం సమ స్తరిపు భైరవమ్ ॥
భైరవం శ్వవరారూఢం దిగంబర ముపాశ్రయే ॥
ఓం భూః దుందుభ్యబ్ద దేవతాం భైరవ మా... మి ।

57. హనూమంతం వాయుసుతం రుధిరోద్గారి సంజ్ఞకం ।
సముద్ర లంఘనోద్యుక్తం దీర్ఘలాంగూల మాశ్రయే ॥
ఓం భూః రుధిరోద్గార్యబ్ద దేవతాం హనుమంత మా... మి ।

58. సరస్వతీం భాసమాన వీణోజ్జ్వల కరాంబుజాం ।
రక్తాక్షి సంజ్ఞకాం దేవీం ప్రపద్యే వాగ్విభూతిదామ్ ॥
ఓం భూః రక్తాక్ష్యబ్ద దేవతాం సరస్వతీ మా... మి ।

59. దాక్షాయణీం క్రోధనాఖ్యాం దక్షక్రతుహర ప్రియాం ।
శుకారూఢాం శూలధరాం భజేఽ భీష్టస్య సిద్ధయే ॥
ఓం భూః క్రోధనాబ్ద దేవతాం దాక్షాయణీ మా.... మి ।

60. ప్రపద్యే క్షయ సంఖ్యానాం లక్ష్మీం క్షీరాబ్ధి కన్యకాం ।
హంసారూఢా మిందుముఖీం పాణిద్వయ కృతాంబుజామ్ ॥
ఓం భూః క్షయాబ్ద దేవతాం లక్ష్మీ మా ... మి ।

ఇత్యావాహ్య, ప్రాణాన్ ప్రతిష్ఠాప్య పంచోపచారైస్సం పూజయేత్ ॥

యుగ కలశ స్థాపనమ్

అబ్ద కలశస్య దక్షపార్శ్వే యుగ కలశే జన్మయుగాది ద్వాదశ యుగ దేవతా నావా
పూజయేత్ ॥

తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యన్తి సూరయః। దివీవ చక్షు రాతతమ్ ॥
ఓం భూః విష్ణుం యుగేశ మావాహయామి। ఓం భువః - ఇత్యాది

బృహస్పతే అతి యదర్యో అర్హాద్ద్యుమ ద్విభాతి
క్రతుమ జ్జనేషు। యద్దీదయ చ్ఛవసార్త ప్రజాత
తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్ ॥
ఓం భూః బృహస్పతిం యుగేశ మావాహయామి। - ఇత్యాది

ఇంద్రః సువర్షా జనయన్న హాని జిగాయోశిగ్భిః
పృతనా అభిశ్రీః। ప్రారోచయ న్మనవే కేతు మహ్నామ్।
అవిన్ద జ్యోతి ర్బృహతే రణాయ ॥ (బ్రా. 2-4-3-6)
ఓం భూః ఇంద్రం యుగేశ మావాహయామి। - ఇత్యాది।
అగ్నే సుకేతునా। రయిం విశ్వాయు పోషసమ్।
మార్డీకం ధేహి జీవసే ॥ (బ్రా. 2-4-5-3)
ఓం భూః అగ్నిం యుగేశ మావాహయామి ।- ఇత్యాది
తన్న స్తురీప మగ్రియం విశ్వరూప ముపహ్వయే।
అస్మాక మస్తు కేవలః॥ (సం. 3-1-11)
ఓం భూః త్వష్టారం యుగేశ మావాహయామి। - ఇత్యాది
అహి ర్బుధ్నియ మంత్రం మే గోపాయ। య మృషయ
స్త్రైవిదా విదుః। ఋచః సామాని యజూగ్ంషి।
సా హి శ్రీ రమృతా సతామ్ ॥
ఓం భూః అహిర్బుధ్నం యుగేశ మావాహయామి। - ఇత్యాది
పునర్నః పితరో మనో దదాతు దైవ్యోజనః।
జీవం (వ్రాతగ్ం) సచేమహి ॥ (సం. 1-8-5)
ఓం భూః పితరం యుగేశ మావాహయామి। - ఇత్యాది
యస్మిన్ సూరా భిశోచతి పౌరుషేయేణ దైవ్యేన।
ఇదం తు విశ్వేదేవా న్నాథితో జోహవీమి తే నో
ముఞ్చన్త్వ సః ॥ (సం. 4-7-15)
ఓం భూః విశ్వేదేవం యుగేశ మావాహయామి। - ఇత్యాది

9. సోమ యా స్తే మయో భువ ఊతయః సన్తి దాశుషే। తాభిర్నో వితా భవ॥
(సం. 4-1-11)

ఓం భూః సోమం యుగేశ మావాహయామి ।- ఇత్యాది

10. ఉభా వామిన్ద్రాగ్నీ ఆహువ ధ్యా ఉభా రాధసః
సహ మాదయధ్యై । ఉభా దాతారా విషాగ్ంరయీ ణా
ముభా వాజస్య సాతయే హువేవాం ॥ (సం. 1-5-5)

ఓం భూః ఇంద్రాగ్నీ యుగేశా వావాహయామి । - ఇత్యాది

11. అశ్వినా వవసే విహ్వాయే వాఘ్। ఆ నూనం యాతగ్ం
సుకృతాయ విప్రా ప్రాతర్యుక్తేన సువృతా రథేన ।
ఉపాగచ్ఛత మవసా ఉ ఉ గతం నః ॥ (బ్రా. 2-4-3-7)

ఓం భూః అశ్వినౌ యుగేశా మావాహయామి । - ఇత్యాది

12. భగ ప్రణేత ర్భగ సత్యరాధః । భగేమాం ధియ ముదవ
దదన్నః । భగ ప్రణో జనయ గోభి రశ్వైః । భగ
ప్రన్నృభి ర్నృవంతః స్యామ ॥ (బ్రా. 1-565-2)

ఓం భూః భగం యుగేశ మావాహయామి । - ఇత్యాది

- ప్రాణ ప్రతిష్ఠా, పూజా చ కుర్యాత్

వత్సర కలశ స్థాపనమ్

అబ్ద కలశస్య వామపార్శ్వే వత్సర కలశే జన్మవత్సరాది పంచ వత్సరా నావాహ్య పూజయేత్ ॥

ఇదువత్సరాయ పరి వత్సరాయ సంవత్సరాయ కృణుతా బృహన్నమః । తేషాం వయగ్ం సుమతౌ యజ్ఞియానాం జ్యోగజీతా అహతాః స్యామ । (సం. 5-7-2)

- ఇతి కలశే ప్రతిమా నిధాయ

1. అగ్న ఆయూగ్ంషి పవస ఆ సువోర్జమిషం చ నః ।
ఆరే బాధస్వ దుచ్ఛునామ్ ॥ (సం. 1-5-5)

ఓం భూః సంవత్సర దేవతా మగ్ని మావాహయామి ।- ఇత్యాది

2. హిరణ్యపాణి మూతయే సవితార ముపహ్వయే।
స చేత్తా దేవతా పదమ్। (సం. 1-4-25)
ఓం భూః పరివత్సర దేవతాం సూర్య మావాహయామి - ఇత్యాది

3. ఉభే సుశ్చంద్ర సర్పిషో దర్వీ శ్రీణీష ఆసని । ఉతోన
ఉత్పుపూర్యా ఉక్థేషు శవసస్పత ఇషగ్ం స్తోతృభ్య ఆ భర ॥ (సం.1-4-4)
ఓం భూః ఇడావత్సర దేవతాం చంద్ర మావాహయామి - ఇత్యాది

4. ప్రజాపతే నత్వ దేతాన్యన్యో విశ్వా జాతాని పరితా
బభూవ। యత్కామా స్తే జుహుమ స్తన్నో అస్తు
వయగ్గ్స్యామ పతయో రయీణామ్ ॥
ఓం భూః అనువత్సర దేవతాం ప్రజాపతి మావాహయామి - ఇత్యాది

5. నమో హిరణ్య బాహవే హిరణ్య వర్ణాయ హిరణ్య
రూపాయ హిరణ్య పతయేఽ మ్బికా పతయ ఉమా
పతయే పశుపతయే నమో నమః
ఓం భూః ఉద్వత్సర దేవతాం గౌరీపతి మావాహయామి- ఇత్యాది

అయన కలశ విధిః

అథ కలశస్య పరితః పూర్వాది ప్రాదక్షిణ్యేన అయన, ఋతు, మాస, పక్ష, తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ కలశేషు జన్మాది తత్తద్దేవతా నావాహ్య పూజయేత్॥ తథాహి
అయన కలశే జన్మాయనాది అయనద్వయ మావాహ్య పూజయేత్॥

1. ఉదుత్యం జాతవేదసం దేవం వహంతి కేతవః ।
దృశే విశ్వాయ సూర్యమ్ ॥ (సం. 1-4-37)
ఓం భూః దక్షిణాయన దేవతాం సూర్య మావాహయామి ॥ - ఇత్యాది

2. త్వగ్ం సోమ ప్రచికితో మనీషా త్వగ్ం రజిష్ఠ
మను నేషి పంథామ్। తవ ప్రణీతీ పితరో న
ఇందో దేవేషు రత్న మభజన్తధీరాః । (సం. 2-6-12)
ఓం భూః ఉత్తరాయణ దేవతాం చంద్ర మావాహయామి - ఇత్యాది
- ప్రాణ ప్రతిష్ఠా పూజా చ కుర్యాత్ ॥

ఋతు కలశ విధిః

ఋతు కలశే జన్మాది షడృతూనావాహ్య పూజయేత్ । యథా ॥

గ్రీష్మో హేమన్త ఉత నో వసన్తః శరద్వర్షాః సువితం నో అస్తు । తేషా మృతూనాగ్ం

శత శారదానాం నివాత ఏషా మభయే స్యామ ॥ (సం. 5-7-2)

-ఇతి కలశే ప్రతిమాం నిధాయ

1 అగ్ని మీడే పురోహితం। యజ్ఞస్య దేవ మృత్విజం ।
హోతారగ్ం రత్న ధాతమమ్ ॥ (సం. 4-3-13)

ఓం భూః వసంతర్తు దేవతా మగ్ని మావాహయామి - ఇత్యాది

2 అగ్ంహోముచే ప్రభరేమా మనీషా మోషిష్ఠ దావ్నే
సుమతిం గృణానాః ఇద మింద్ర ప్రతి హవ్యం గృభాయ
సత్యాః సన్తు యజమానస్య కామాః॥ (సం. 1-6-12)

ఓం భూః గ్రీష్మర్తు దేవతాం ఇంద్ర మా..మి - ఇత్యాది

3 యదిదం మాఽభిశోచతి పౌరుషేయేణ దైవ్యేన ।
స్తౌమి విశ్వాన్దేవా న్నాథితో జోహవీమి తేనో
ముంచత్వేనసః ॥ (సం. 4-7-15)

ఓం భూః వర్షర్తు దేవతా న్విశ్వేదేవా నావాహయామి । ఇత్యాది

4 మన్వే వాం మిత్రావరుణా తస్య విత్తగ్ం సత్యౌజసా
దృగ్ంహణా యం నుదేథే । యా రాజానగ్ం సరథం
యాథ ఉగ్రా తానో ముంచత మాగసః । (సం. 4-7-15)

ఓం భూః శరదృతు దేవతే మిత్రావరుణా వావాహయామి - ఇత్యాది

5 బృహస్పతే అతియదర్యో అర్హాద్ద్యుమద్విభాతి క్రతు
మజ్జనేషు। యద్దీదయచ్ఛవసర్త ప్రజాత తదస్మాసు
ద్రవిణం ధేహి చిత్రం ॥

ఓం భూః హేమంతర్తు దేవతాం బృహస్పతి మావాహయామి - ఇత్యాది

6 బృహస్పతే అతి.. ధేహి చిత్రం ॥

ఓం భూః శిశిరర్తు దేవతాం బృహస్పతి మావాహయామి । ఇత్యాది

- ప్రాణ స్థాపనం కృత్వా సంపూజయేత్ ।

మాసకలశ విధిః

మాసకలశే "మధుశ్చ మాధవశ్చే" తి ప్రతిమాం నిధాయ జన్మమాసాది ద్వాదశ మాసానావాహ్య పంచోపచారైః పూజయేత్ - యధా -

మధుశ్చ మాధవశ్చ శుక్రశ్చ శుచిశ్చ నభశ్చ నభస్యశ్చే షశ్చోర్జశ్చ సహశ్చ సహస్యశ్చ తపశ్చ తపస్యశ్చోప యామ గృహీతోసి సగ్ంసర్పోఽ స్యగ్ంహస్పత్యాయ త్వా ॥ (సం. 1-4-14) - ఇతి ప్రతిమాం నిధాయ

